నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
శుక్రవారం 4-4-2025
పేజీలు: 8

### మాజీ ఎంపీ ఎంవీవీ నిర్మాణాలపై
# ఈడీ కన్నేర్ర



## సిరిపురం ప్రాజెక్టులో సోదాలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** వైసీపీ తాజా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకి మరో షాక్ తగిలింది. విశాఖలో ఎంవీవీ సంస్థ చేస్తున్న నిర్మాణాల వద్ద గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారులు సోదాలు చేశారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సిరిపురం జంక్షన్ వద్ద ఎంవీవీ నిర్మిస్తున్న అతి పెద్ద ప్రాజెక్ట్ ఎంవీవీ పీక్ వద్ద నిర్మాణాలను ఈడీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న వార్త విశాఖలో దావానంలా వ్యాపించింది. గతంలో ఈ స్థలం పై అనేక వివాదాలు చుట్టుముట్టడంతో బాటు పలు ఆందోళనలు కూడా జరిగాయి. ఇప్పటి కూటమి ప్రభుత్వం లోని పార్టీలన్నీ సిరిపురం ప్రాజెక్టును అడ్డుకునేందుకు సర్వశక్తులు కూడదీసుకుని మరీ ఆందోళనలు చేశారు.

అప్పట్లో ప్రకటించినట్టుగానే అధికారం చేపట్టిన వెంటనే ఆ జంక్షన్ వద్ద అడ్డంగా ఏర్పాటు చేసిన డివైడర్ లను తొలగించారు.

ఇటీవల ఎండాడ హయగ్రీవ ప్రాజెక్ట్ లోనూ ఈ డీ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే అన్ని ప్రాజెక్టులలోనూ భారీ అవకతవకలు జరిగినట్టు ఈడి అధికారుల నిర్ధారణకొచ్చినట్టు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు ఎం వి వి పీక్ నిర్మాణాలలో జరుగుతున్న అక్రమాలపై తనిఖీలు చేస్తున్నట్టు చెబుతున్నారు. ఎం వీవీ పీక్ నిర్మాణాలకు సంబంధించి జీవీఎంసీ భారీ ఎత్తున ప్రయోజనం చేకూర్చినట్టు కూడా గుర్తించారు.

### ఏసీబీకి చిక్కిన
## డీఎంహెచ్ఓ, సీసీ



**శ్రీకాకుళంటౌన్, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** ఒక ఉద్యోగికి రీపోస్టింగ్ ఇవ్వడానికి రూ.20 డిమాండ్ చేసి ఆ మొత్తాన్ని సీసీ ద్వారా తీసుకుంటుండగా డిఎంహెచ్ఓను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెండ్గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు కళ్లేపల్లి పీహెచ్‌సీలో సీనియర్ సహాయకురాలిగా పనిచేసిన దివ్యాంగురాలు ఎ. కాంతమ్మ 2024 అక్టోబర్ 2న మెడికల్ లీవ్పై వెళ్లి, ఆ తర్వాత సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరై రీపోస్టింగ్ కోసం ఆర్జేడీ నీ సంప్రదించింది.

(తరువాయి 2వ పేజీలో)

## బాధితురాలిని పరామర్శించిన గంటా



**విశాఖపట్నం, ఏప్రిల్ 3 , మేజర్ న్యూస్ :** మధురవాడ స్వయంకృషి నగర్‌లో ప్రేమోన్మాది నవీన్ దాడి సంఘటనలో బుధవారం తీవ్రంగా గాయపడి విశాఖ మెడి కవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నక్కా దీపికను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజుతో కలిసి పరామర్శించారు. బాధితురాలికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను గంటా కోరారు.

### రుణ మంజూరులో బ్యాంకులు ప్రజలకు
# పూర్తి సహకారం అందించాలి



### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఏప్రిల్ 3 , మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి పొందాలనుకునే అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని, ప్రత్యేక చొరవ చూపాలని, సులభతర విధానాలు పాటిస్తూ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వివిధ సామాజిక వర్గాల ప్రజల నుంచి దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి తగిన విధంగా అండగా నిలవాలని చెప్పారు. ఈ మేరకు ఎల్డీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు బ్యాంకు ప్రతినిధులతో గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు.

### బహిరంగ ధూమపానం, స్కూల్స్/కాలేజీల దగ్గర పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై
# కఠిన చర్యలు
### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



**విశాఖపట్నం, ఏప్రిల్ 3 , మేజర్ న్యూస్ :** విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారోగ్య శాఖతో కలిసి విశాఖపట్నం నగర పోలీసులు బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేసే వారిపై మరియు విద్యా సంస్థలకి 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి తగు ప్రాతిపదిక రూపొందించారు. సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టంని ప్రభావవంతంగా అమలు చేయడానికై, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (తరువాయి 2వ పేజీలో)

## రికార్డుల టాంపరింగ్‌పై కలెక్టర్ అంబేద్కర్ ఆగ్రహం



**విజయనగరం బ్యూరో ,ఏప్రిల్ 3 , మేజర్ న్యూస్ :** రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భోగాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ గురువారం పర్యటించారు. కలెక్టర్ ముందుగా తూడెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న భూ వివాదం పై గ్రామస్తులను ఆరా తీశారు. భూములను పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివాదం కావడంతో, ముందుగా గ్రామ పెద్దలు, గ్రామస్తులంతా కలిసి చర్చించుకోవాలని సూచించారు. అప్పటికి పరిష్కారం కాకపోతే గ్రామాన్ని మరోసారి రి సర్వే చేసి, ఎవరి భూముల వారికి అప్పగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి, రాష్ట్ర మంత్రి లోకేష్ కు, జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన గ్రీవెన్స్ వినతులపై భోగాపురం తాసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. ఒక్కో వినతిని పరిశీలించి, సంబంధిత అర్జీదారులతో ఫోన్లో, మరికొందరితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. భూముల రికార్డులను పరిశీలిస్తుండగా ఎఫ్.సి. ఓ రికార్డుల్లో కవులవాడ గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్ 128 కి చెందిన వివరాలతో కూడిన రెండు పేజీలు ట్యాంపరింగ్ జరిగినట్లు కలెక్టర్ గుర్తించారు. రెండు అసలు పేజీలను తొలగించి, వాటి స్థానంలో కొత్తగా రెండు పేజీలను అతికించి రికార్డుల్లోని వివరాలను మార్పు చేసి, డి పట్టాలను జారీ చేసినట్లు గుర్తించారు. వీటిపై పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సత్వర న్యాయం అందించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో ఆర్ డి ఓ డి.కీర్తి, తాసిల్దార్ సురేష్, ఇతర రెవెన్యూ, సర్వే సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ప్రకృతిని పరిరక్షించాలి

## రీజనల్ తిమొటిక్ లీడ్ కె ప్రకాష్



**గరుగుబిల్లి, ఏప్రిల్ 3,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని రైతు సేవా కేంద్రలలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవ సాయ విభాగం మరియు జిల్లాలోని మిగతా వ్యవసాయ అనుబంధ శాఖలు ,స్వచ్ఛంద సంస్థలతో అను సంధాన సమావేశమును నిర్వహిం చారు.ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ రీజనల్ తిమోటిక్ టిక్ లీడ్ కె ప్రకాష్ మాట్లాడుతూ రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి అన్ని శాఖల సమన్వయంతో పనిచేయవలసిన ఆవశ్యకత ఉన్నదని ప్రకృతిని పరిరక్షించడానికి ప్రకృతి వ్యవసాయ విధానమును అమలు చేయడం ఉత్తమమైన మార్గమని ఏవిధమైన రసాయనికి ఎరువులు- పురుగు మందులు వాడకుండ సహజంగా లభించే వనరులను ఉపయోగించు కుని, తక్కువ పెట్టుబడితో, అవసర మైన సందర్భంలో కషాయాలు ద్రావణాలు తయారు చేసుకుని పంటలపై ఉపయోగించు కోవడం వలన బహుళ ప్రయోజనం కలుగుతుందని రైతులు తమ పండించే ఆహార ఉత్పత్తులు పండించుకుని ఇంటి అవసరాలు వినియోగించు కోవడం కాకుండా మిగిలిన పరిమాణం మార్కెట్ చేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసా యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల్లోని సేవలను సద్వినియోగం చేసుకోవాలని రీజనల్ పరిధిలోని అన్ని గ్రామాలలో భూమిని సార వంతం చేసుకోవడానికి నవ ధాన్యాలను 20 నుంచి 30 రకాల విత్తనాలు మిశ్రమం సమకూర్చుకుని తొలకరి వర్షాలకు ముందుగా వేసు కోవడం వలన భూమి సారవంతం చెందడంతో పాటు ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు లభిస్తాయ న్నారు. రైతులకు బహుళ ప్రయోజనం కలుగుతుందని ఇందుకు కార్యకర్తలు కూడా కృత నిశ్చయంతో పని చేయవలసిన అవసరం ఉందన్నారు.జట్టు వ్యవ స్థాపకులు మరియు, స్కూల్ సిలబస్ డెవలప్మెంట్ సీనియర్ కన్సల్టెంట్ డా డి పారినాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రసాయనక ఎరువులు, పురుగు మందులు వాడడం వలన భూమి సారవంతం కోల్పోవడంతో పాటు ప్రకృతిని నష్టపరచడం జరుగుతుం దని ఇలా చేయడం వలన మరో 50 సంవత్సరాల తర్వాత భూమి మీద ఏవిధమైన పచ్చని గడ్డి మరియు ఏ విధమైన పంటలు పండే మొక్కలు మొలవని,అటువంటి పరిస్థితులలో ఎడారి వలె భూభాగమంత మారి పోతుందని అలా కాకుండా ఇప్పటి నుంచి ప్రతి వ్యక్తి, ప్రతి రైతు తమ కున్న పూర్తి స్థాయి విస్తరణలో ప్రకృతి వ్యవసాయ విధానాల ద్వారా పంటల పండించుకోవడం మరియు సంబంధిత గ్రామాలలో పాఠశాల లోనే ఖాళీ ప్రాంగణంలో గార్డెన్ లు వేసుకొని పంటల పండించుకో వడం, పండిన ఆహార ఉత్పత్తులు మధ్యా హ్న భోజన పథకంలో ఉపయోగిం చు కోవడం వలన పౌష్టికాహారం పొందడంతో పాటు ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు వారి యొక్క సహాయ సహకారంతో, పని అను భవం మరియు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం, వినియోగించడం జరుగుతుంద న్నారు. రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమసుందర్ మాట్లాడుతూ మారు తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక వ్యవసాయ పనిముట్లను ఉపయోగించుకుని తక్కువ శ్రమతో ఎక్కువ పని చేయడం, అధిక దిగుబడులు సాధించేటట్లు చేయడం వలన రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించిడం జరుగుతుందని అందుకు కార్యకర్త లు కూడా అందుబాటులో ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏ డి ఏ నిర్మలాదేవి,మండల వ్యవసాయ అధికారి రేగిడి విజయభారతి, వెలుగు ఏ.పి.యం పెదిరెడ్ల అప్పల నాయుడు, సి సి చందాన తిరుపతి రావు, స్కూల్ సిలబస్ జూనియర్ కన్సల్టెంట్ టి శివాజీ, యన్. ఎఫ్. ఏ గొల్లు అన్నపూర్ణ, దేవిప్రసాద్, మండల్ ఇన్చార్జ్ వి పోలినాయుడు మరియు వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచిర్యాంకులు సాధించాలి: మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన



**నరసన్నపేట ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణం లోని డిఆర్ఎన్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి, వైయస్సార్సీపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, ధర్మాన రామలింగం నాయుడు డిగ్రీ కళాశాల ఆవరణలో ఎంసెట్ కోచింగ్ శిక్షణ శిబిరాన్ని కళాశాల అధ్యాపక బృందం నిర్వహిస్తుంది. విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడే ఎంసెట్ మెటీరియల్ విద్యార్థులకు అందించే కార్యక్రమాన్ని అధ్యాపకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ అధ్యాపకుల బోధనలు చక్కగా అవగతం చేసుకొని, మెటీరియల్ లో ఉన్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదువుకొని మంచిర్యాంకులు సంపాదించాలని, భావితరానికి ఉపయోగపడే డాక్టర్లు ఇంజనీర్లుగా రూపొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎన్ అధ్యాపక బృందం తో పాటు, వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వీవీ లక్ష్మీనారాయణ 60వ పుట్టినరోజు వేడుకలు





**విశాఖపట్నం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** సిబిఐ మాజీ జెడి, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వివి లక్ష్మీనారాయణ 60వ పుట్టినరోజు వేడుకలను విశాఖపట్నంలోని జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి దివ్యాంగుల ఆశ్రమం (నేత్రాలయ) తొట్లకొండ వద్ద ఉన్న ఆశ్రమంలో చిన్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, నగరంలోని నరసింహ నగర్ రాయల్ విల్లాలో బడా రమేష్ బాబు , బొత్స సురేష్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను, బుద్దాల కృష్ణమోహన్, లంకా పెద్దబాబు, పోప్పోపు నాగేశ్వరావు, మరియు జెడి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జేడీ అభిమానులు కేక్‌లు కట్ చేసి.. పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనేకమంది ప్రముఖులు జేడీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయి)

# ఏసీబీకి చిక్కిన డీఎంహెచ్‌వో, సీసీ

ఆర్జేడీ కార్యాలయం రీపోస్టింగ్ ఇవ్వాలని డిఎంహెచ్ఓ కు ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అవ ఎలుచేయాలని డిఎంహెచ్ఓ కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించలేదు. రీపోస్టింగ్ కోసం సీసీ వాన సురేష్ డిఎంహెచ్ఓబాలమురళీకృష్ణతో మాట్లాడి రూ. 20వేలు డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీ అధికారులను సంప్రదించింది. అందులో భాగంగా గురువారం డిఎంహెచ్ఓ బాలమురళీ కృష్ణ చాంబర్ లో సీసీ వాన సురేష్ కు రూ.20 వేలు నగదు ఇచ్చింది. ఏసీబీ అధికారులు ఇచ్చిన

రూ.500 నోట్లును కాంతమ్మ సీసీ వాన సురేష్ కు ఇవ్వడం, ఆయన వద్ద డిఎంహెచ్ఓ బాలమురళీ కృష్ణ తీసుకొని జేబులో పెట్టుకున్నాడు. ఆ సమయంలో ఏసీబీ అధికారులు ప్రవేశించి డిఎంహెచ్ఓ బాలమురళీకృష్ణ జేబుల్లో నుంచి పౌడర్ పూసిన నోట్లు స్వాధీనం చేసుకొని డి ఎం హెచ్ ఓ, సీసీ సురేష్ ను అదుపులోకి తీసుకున్నారు. రికార్డులు పరిశీలించిన అనంతరం విచారించి కేసు నమోదుచేసి విశాఖపట్నం తరలించడానికి సిద్ధమయ్యారు. ఇటీవల పాలకొండలోనూ సీసీ ద్వారా డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటుండగా కమిషనర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అదే మాదిరిగా జిల్లా కేంద్రంలో డిఎంహెచ్ఓ సీసీ ద్వారా డబ్బులు వసూలుచేయించి అడ్డంగా బుక్కయ్యారు. డిఎంహెచ్ఓ గా అర్హత లేకపోయినా అధికార పార్టీ నాయకుల సిఫార్సుతో జనవరి 4న విధుల్లో చేరిన బాలమురళీకృష్ణ లంచావతరం ఎత్తి మూడు నెలల్లోనే ఏసీబీకి పట్టుపబడ్డారు. సీసీగా నెల రోజుల క్రితం రాజకీయ సిఫార్సుతో విధుల్లో చేరిన వాన సురేష్ ఇటీవల ప్రతి ఫైల్ కి డబ్బులు వసూలుచేస్తూ డిఎంహెచ్ఓ తో కలిసి వాటాలు పంచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

మరియు రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో జిల్లాలోని పోలీసు అధికారులకి విశాఖ నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు సమగ్ర శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో పొగాకు వ్యతిరేకంగా పోరాడటంలో పోలీసు అధికారులందరూ పొగాకు కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రమాణం చేశారు.

# కఠిన చర్యలు

ఈ సందర్భంగా కమీషనర్ ఆఫ్ పోలీస్ డా.శంఖబ్రత బాగ్చి, మాట్లాడుతూ పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 48 వేల మరణాలు సంభవిస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. సీవోటీపీఏపైన నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు పోలీసు అధికారులకు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో సహాయపడుతుందన్నారు. కాట్పా చట్టం లోని సెక్షన్ 6 (బి) ప్రకారం విద్యాసంస్థలకి 100 యార్డులు (300 ఫీట్ల) పరిధిలో పొగాకు విక్రయించడం నిషేధం అని తెలిపారు. పెద్ద వయస్కుల వారు పొగాకు వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకున్నప్పటికీని, పిల్లల్ని పొగాకు వ్యసనపరులు కాకుండా రక్షించడం మరియు వాళ్ళని పొగాకు ఉత్పత్తులకు అలవాటు కాకుండా నిరోధించడం మన కర్తవ్యం అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఏపీ పోలీసుల నిబద్ధతను అభినందిస్తూ, డాక్టర్ ఉమాశంకర తంత్రవాహి-మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, విశాఖపట్నం మరియు వాయిస్ ఆఫ్ టొబాకో విక్టిమ్స్ పాట్రన్ గారు మాట్లాడుతూ, 90% నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లు నేరుగా పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లనే కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు వాడకాన్ని అరికట్టడంలో రాష్ట్రంలోని వైద్యులందరూ చేస్తున్న సమిష్టి కృషి కంటే పోలీసులు అమలు చేసే నివారణ చర్యలు ఎక్కువమంది ప్రాణాలను రక్షించగలవని ఆయన వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20% పెద్దలు (15 సంవత్సరముల పైబడిన వాళ్లు) ఏదో ఒక రూపంలో పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఆశ్చర్యకరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగటున రోజుకి 250 కంటే ఎక్కువ మంది పిల్లలు పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ప్రారంభిస్తున్నారు కాగా భారతదేశంలో సగటున రోజుకి 5,500 మంది పిల్లలు ప్రతిరోజు పొగాకు వాడకాన్ని ప్రారంభిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది వాటికి బానిసలుగా మారుతున్నారు. అంతేకాకుండా జువైనల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ఎవరైనా మత్తు కలిగించే పదార్థాలు లేదా మద్యం లేదా పొగాకు ఉత్పత్తులు లేదా సైకోట్రోపిక్ పదార్థాన్ని కలిగిన ఉత్పత్తులని తగిన అర్హత కలిగిన వైద్యుల ఆదేశానుసారం తప్ప ఇంకా ఏ ఇతర సందర్భాల్లోనైనా పిల్లలకు ఇచ్చిన లేదా ఇవ్వడానికి కారణమైనా వారికి ఏడేళ్లు వరకు కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది మరియు లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుంది. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా గౌరవ కమీషనర్ ఆఫ్ పోలీస్ గారు విశాఖపట్నం నగర పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్లలో "నో స్మోకింగ్" బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాట్పా చట్టం లోని సెక్షన్ -4 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమన్నారు.

# జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు


## విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా సారిపల్లిలో గల పోలీసు శిక్షణ కేంద్రం, ఏపిఎస్పీ చింతలవలసలో గల బెటాలియన్శిక్షణ కేంద్రంను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ ఏప్రిల్ 3న సందర్శించి, పోలీసు శిక్షణ కేంద్రంలో గల మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ సారిపల్లిలోని పోలీసు శిక్షణ కేంద్రంలో పోలీసు శిక్షణకు కావాల్సిన, అవసరమైన మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. పోలీసు కానిస్టేబుళ్ళ నియామకాలు కొద్ది రోజుల్లో పూర్తికానున్న నేపథ్యంలో శిక్షణకు వచ్చే కానిస్టేబుళ్ళకు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలోను, బెటాలియన్ శిక్షణ కేంద్రంలోగల మౌళిక వసతులను పరిశీలించామన్నారు. శిక్షణ కేంద్రాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, ఇంకనూ అవసరమైన మౌళిక వసతుల కల్పన గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీసు శిక్షణ కేంద్రాల్లోగల తరగతి గదులను, ఆఫీసు కార్యాలయం, వంట గది, డైనింగు హాలు, స్టోరు రూం, వాష్ రూంలను, స్నానపు గదులను, మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ, పరేడ్ గ్రౌండు, లైబ్రరీ, ఫైరింగు రేంజ్ లను విశాఖ డిఐజి పరిశీలించారు. శిక్షణ కేంద్రం ప్రారంభంలో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించి, వాటికి అదనంగా అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. శిక్షణ కేంద్రంలో మంచాలు, పరుపులు,క్రీడా సామగ్రి, టేబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానుల పని తీరును డిటిసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రం లో సుమారు 200మంది పోలీసు కానిస్టేబుళ్ళు శిక్షణ పొందేందుకు అవసరమైన నిర్మాణాలను గతంలోనే చేపట్టినట్లుగా అధికారులు డిఐజికి వివరించారు. ప్రస్తుతం శిక్షణ కేంద్రంలోగల టీచింగు, నాన్ టీచింగు సిబ్బందిగా ఎంతమంది పని చేస్తున్నదన్న విషయాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ రేంజ్ డిఐజికి వివరించారు. శిక్షణ కేంద్రంలో ప్రధానంగా మంచినీటి సమస్య ఉన్నట్లుగా అధికారులు డిఐజి దృష్టికి తీసుకొని రాగా, శిక్షణ కేంద్రంకు అవసరమైన మంచినీటి వసతిని కల్పించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి, చర్యలు చేపడతామని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి తెలిపారు.విశాఖపట్నం రేంజ్ డిఐజి వెంట జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిటిసి డిఎస్పీ ఎం.వీర కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, డిటిసి సిఐ బి.లలిత, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నుకున్న ప్రజలు తృప్తి చెందేలా సభలు నిర్వహణ: స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**రామభద్రపురం, ఏప్రియల్ 3 మేజర్ న్యూస్:** మనల్ని ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్న ప్రజలు సభలలో మన ప్రవర్తన పట్ల, వారి సమస్యల పట్ల మనం స్పందించే తీరు పట్ల సంతృప్తి చెందేలా శాసనసభను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.గురువారం ఉదయం స్థానిక మండల పరిధిలోని భూశాయవలస గ్రామంలో కళ్యాణమండపంలో జరిగిన సీనియర్ రాజకీయ నాయకుడు,సాలూరు సమితి మాజీ అధ్యక్షుడు గంట తిరుపతిరావు కుమారుని వివాహానికి హాజరైన ఆయన స్థానిక విలేఖర్లతో కొద్దిసేపు మాట్లాడారు.శాసనసభ దేవాలయం వంటిదని,దానికి స్పీకర్ పూజారి వంటివాడు మాత్రమేనని,సభ్యుల న్యాయమైన కోర్కెలను భగవంతుని వంటి సభానాయకుని దృష్టిలో పెట్టడమే మా విధులని అన్నారు.అందుకు సభలను మనల్ని ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షల మేరకు హుందాగా నడపాలని,సభ్యులు కూడా తమ ప్రవర్తనతో హుందాగా వ్యవహరిస్తూ తమను ఎన్నుకున్న ప్రజలు తృప్తి చెందేలా సభలలో వ్యవహరించాలని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సభా నాయకుడు చంద్రబాబు నాయుడు తనను స్పీకర్ గా ఎన్నుకున్న వెంటనే సంవత్సరంలో 60 రోజుల పాటు సభ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసానని,వెంటనే ఆయన స్పందిస్తూ చర్యలు తీసుకున్నారని తెలిపారు.సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు గానీ,సమస్యలకు గానీ తప్పనిసరిగా సంభందించిన మంత్రులు జవాబులు చెప్పేటట్లు చర్యలు తీసుకుంటున్నామని,అదే రోజు కుదరకపోతే మరుచటి దినం ఖచ్చితంగా జవాబు ఇచ్చేటట్లు ఆదేశాలు ఇచ్చామని అన్నారు.నూతనంగా ఎన్నికైన సభ్యులకు చర్చల్లో పాల్గొనే విధంగా ప్రాధాన్యత ఇస్తూ సమయాన్ని కేటాయిస్తున్నామని తెలిపారు.శాసనసభలో ఎలా వ్యవహరించాలి,జీరో అవర్ సభా సంఘాలు నియమాలు నిబంధనలు పట్ల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సభ నిర్వహణలో అందరికీ సమ ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణగా నడుపుతున్నామని,సభ్యులు కూడా హుందాగా వ్యవహరిస్తూ సహకరిస్తున్నారని తెలిపారు.ప్రతిపక్ష హోదా కోసం ప్రశ్నించగా నిభందనలు మేరకు వ్యవహరిస్తున్నామని, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యాంగానికి అతీతంగా నిభందనలు ఉల్లంఘించి దయతో ఇచ్చింది మాత్రమే అన్నారు.నిభందనలను కాదని ఇక్కడ ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని తేల్చి చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగుల వంటి వారే శాసనసభ్యులని,విధులు నిర్వహించకుండా జీతాలు తీసుకోవడం తప్పు కదా,వారిపై చర్యలు తీసుకుంటున్నాము కదా మరి శాసనసభకు హాజరవ్వకుండా, సంతకాలు పెట్టేసి జీత భత్యాలు తీసుకోవడం తప్పే కదా మరి వారిపై చర్యలు తీసుకోవాలా వద్దా అని అన్నారు.మీకు మంత్రి పదవి రాలేదని భాదగా లేదా అని అనగా నేను అన్న నందమూరి దయతో అతి చిన్న వయసులోనే శాసనసభకు ఎన్నికవ్వడమే కాకుండా 27ఏళ్ళకే మంత్రిని అయ్యానని,భారతదేశంలోనే అతి చిన్న వయసులోనే మంత్రినయ్యి రికార్డు సృష్టించిన ఘనత దక్కిందన్నారు.ఏడు సార్లు శాసనసభ్యుడిగా,ఆరు సార్లు మంత్రిగా, ఒకసారి పార్లమెంటు సభ్యునిగా వ్యవహరించి పార్టీయే దైవంగా,కార్యకర్తల బలంతో ఉన్న నన్ను శాసనసభ స్పీకర్ గా చేయడం నా అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు ఆర్ వి యస్ కె కె రంగారావు బేబినాయన, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు గాదే శ్రీనివాసులు నాయుడు,బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు,కంది చంద్రశేఖర్,మండల తెలుగుయువత అధ్యక్షుడు ముల్లు రాంబాబు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి గంట సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యూష సేవలు మరువలేనివి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** కందివలస సచివాలయం పరిధిలో పనిచేసిన వ్యవసాయ సహాయ అధికారిని ప్రత్యూష సేవలు చిరస్మరణీయమని జనసేన మండల శాఖ అధ్యక్షులు జలపారి అప్పల ద్వారా అన్నారు. పదోన్నతిలో భాగంగా బదిలీపై వెళ్తున్న వ్యవసాయ సహాయ అధికారిని ప్రత్యూష కు కందివలస సచివాలయంలో ఘనంగా సత్కార కార్యక్రమాన్ని మండల జనసేన అధ్యక్షులు జలపారి శివ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కందివలస, కనిమెళ్ళ సచివాలయాలకు వ్యవసాయ సహాయ అధికారిగా అందించిన సేవలు మరువలేని వన్నారు. రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎరువులు, విత్తనాల విషయంలో రైతులకు పూర్తిస్థాయిలో అందే విధంగా విశేషమైన కృషి అందించడం అభినందనీయమన్నారు. ఇంతటి సేవలు అందించిన ప్రత్యూష చీపురుపల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారినిగా పదోన్నతపై బదిలీపై వెళ్లడం ఒకవక్క సంతోషంగా ఉన్నప్పటికీ, మరో పక్క ఆమె బదిలీపై వెళ్లడం కొంతమేర నిరాశపరిచినట్లు అయిందంటూ శివ పేర్కొన్నారు. అనంతరం ఆమె సేవలను గుర్తిస్తూ రైతులతో కలిసి దుస్సాలువ కప్పి మెమెంటోలను అందజేశారు.

## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:**ఎల్ కోట మండల కేంద్రం లోని టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రజాదర్బారు నిర్వహించి నియోజక వర్గ ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ" పెన్షన్, ఎలక్ట్రికల్ మరియు భూ సమస్యలు తదితర 10 వినతులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రంగరాయపురం గ్రామ సరిహద్దు సమస్యను అధికారులు ఇప్పటివరకు తేల్చలేదని వినతి పత్రం ద్వారా మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు ఆధ్వర్యములో గ్రామస్తులు ఎమ్మెల్యేకి వినతి పత్రం ద్వారా పిర్యాదు చేసారు .ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వపెద్దల దృష్టికి తీలుసుకు వెళతాను అన్నారు అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు.అదే విధంగా నాడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయని అలాగే మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత్కాలిక పాఠశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బేబినాయన హామీ

**బొబ్బిలిరూరల్, ఏప్రిల్ 3: మేజర్ న్యూస్:** మండలంలోని గిరిజన గ్రామం బట్టి వలస గ్రామంలో పాఠశాల భవనం కావాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు యూటీఎఫ్ రాష్ట్ర ప్రతినిధి విజయగౌరి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు చదువుకునేందుకు తాత్కాలిక పాఠశాల భవనం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని హామీ ఇచ్చారు. అలాగే మరో ఆరు నెలల్లో పక్కా గా పాఠశాల భవనం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.



## ప్రభుత్వ స్థల ఆక్రమణకు చెక్ పెట్టిన రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది



**నెల్లిమర్ల, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని కొండగుంపాం గ్రామంలో విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు స్థానిక నాయకుడు ఒకరు ప్రయత్నిస్తున్నారు. గ్రామం నడిబొడ్డున వైఎస్సార్ విగ్రహం వద్దనున్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, శాశ్వత కట్టడం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని కోసం అవసరమైన మెటీరియల్ డంప్ చేసి, కొంతవరకు గోడలు కూడా నిర్మించారు. ఇంతలో రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. వీఆర్వో వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లెంక తౌడు ఆక్రమిత స్థలాన్ని గురువారం పరిశీలించారు. నిర్మాణం నిలుపుదల చేయాలని సదరు వ్యక్తికి హెచ్చరించారు. దీంతో కట్టడం నిర్మాణాన్ని నిలుపుదల చేశారు. సదరు ఆక్రమిత స్థలంలో గతంలో ఒక బడ్డీ ఉండేదని సమాచారం. సదరు బడ్డీ స్థానంలో శాశ్వత కట్టడం నిర్మించేందుకు ప్రయత్నించినట్లు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## భూముల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా వీఆర్వోలు పనిచేయాలని తాసిల్దార్ గోవింద స్పష్టం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశం తాసిల్దారు గోవింద అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ గోవింద వీ ఆర్వోలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించడమే వీఆర్వోలు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. వివాదాస్పద భూముల విష యంలో జోక్యం చేసుకోకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే భూముల రి సర్వే కార్యక్రమం ప్రారంభమైందని సర్వేను గ్రామ సర్వేయర్లతో కలిసి వీఆర్వోలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇతరత్రా సేవలు విషయంలో కూడా వీఆర్వోలు నాణ్యమైన సేవలను అందించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించినా, సమయ పాలన పాటించకపోయినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా తాసిల్దార్ హెచ్చరించారు.

## పదోతరగతి మూల్యాంకనాన్ని పరిశీలించిన కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం నుంచి ప్రారంభమైన పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పరిశీలించారు. ఇక్కడ 29 తరగతి గదుల్లో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. మొత్తం 813 అసిస్టెంట్ ఎగ్జామినర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, 228 మంది స్పెషల్ అసిటెంట్లు పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. వీరు సుమారు 1,73,819 రెగ్యులర్ విద్యార్థుల పేపర్లు, 12,454 ప్రైవేటు విద్యార్థుల పేపర్లు దిద్దాల్సివుంటుంది. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించాలని, తరగతి గదులను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు.

## అస్వస్థతకు గురై విద్యుత్ లైన్‌మెన్ మృతి



**నెల్లిమర్ల, ఏప్రిల్త 3, మేజర్ న్యూస్:** విద్యుత్ లైన్ మెన్ అస్వస్థతకు గురై, మృతి చెందిన సంఘటన నెల్లిమర్ల నగర పంచాయతీలో తాజాగా చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం పట్టణంలోని తెలుకల వీధిలో నివశిస్తున్న ఎన్ వెంకట స్వరూప్(32) విజయనగరం డివిజన్ పూల్ బాగ్ సెక్షన్లో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం విధులు నిర్వహించిన ఆయన మధ్యాహ్నం వేళ ఇంటికి విచ్చేశారు. ఎండగా ఉండటంతో నిద్రపోయారు. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో నిద్రలేపడానికి ఆయన తల్లి ప్రయత్నించారు. అయితే ఎంతకూ లేవకపోవడంతో ఆందోళనతో కేకలు వేసి, కుటుంబ సభ్యులను పిలిచారు. వారంతా వచ్చి చూడగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించు కున్నారు. నాలుగేళ్ళ క్రితం ఉద్యో గంలో చేరిన స్వరూప్ కు ఇప్పుడిప్పుడే పెళ్లి సంబంధాలు చూస్తున్నామని, ఇంతలోనే చనిపోవడం జీర్ణించుకోలేకపో తున్నామని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

## బొబ్బిలి నూతన సబ్ ట్రెజరీ అధికారిగా పద్మనాభం



**బొబ్బిలి, ఏప్రిల్ 03: మేజర్ న్యూస్:** బొబ్బిలి సబ్ ట్రెజరీ నూతన అధికారి గా పి.వి. పద్మ నాభం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయన గరం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తూ పదోన్నతి పై బొబ్బిలి ఎస్ టి ఓ గా రావడం జరిగింది. ఈయనను ఎంపిడిఓ పి రవికుమార్, గోపి, శ్రీనివాసరావు, పలువురు ఉద్యోగులు కలిసి అభినందనలు తెలియజేశారు.




## నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి: ఎంపీడీవో



**బాడంగి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని 25 పంచాయితీల్లో నా నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో నీటి ఎద్దడి నివారణ చర్యులపై సమీక్ష సమావేశమును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని కావున గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఇప్పటికే ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఉండడం కోసం క్రాస్ ప్రోగ్రాం ను ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఈ కార్యక్రమము విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 10వ తేదీ వరకు ఈ ప్రోగ్రాం ఉన్నదని ఆయన అన్నారు అధికారులంతా ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి మండలంలోని గ్రామాల్లోనా చేతిపంపులను పరిశీలించి రిపేర్లు ఉన్న వాటి అన్నిటిని కూడా మరమ్మత్తులు చేస్తున్నామని ఆయన తెలిపారు అదేవిధంగా పంచాయతీల పరిధిలో ప్రధానమైన కూడళ్లు వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారులకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లైవ్ స్టాక్ ద్వారా జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు: కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్:** మాంసం, గుడ్లు. పాడి ఉత్పత్తి ద్వారా జిల్లాలో అభివృద్ధి సూచీలను పెంచడానికి తగు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ సూచించారు. జిల్లా అభివృద్ధి లో కీలకమైన వ్యవసాయ అనుబంధ రంగమైన లైవ్ స్టాక్ పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పశు సంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల మహిళా సమాఖ్య ద్వారా ప్రతి మండలంలో ఒక గుడ్లు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని డి.ఆర్.డీఏ పి.డి కళ్యాణ చక్రవర్తి కి సూచించారు. అందుకు కావలసిన సాంకేతికపరమైన సహకారాన్ని పశు సంవర్ధక శాఖ అధికారులు అందించాలని తెలిపారు. అందుకోసం రానున్న 10 రోజుల్లో ప్రణాళికలు వేసి ఇవ్వాలన్నారు. అదే విధంగా నియోజకవర్గానికి ఒక మహిళా ఎంట్రప్రేన్యూర్ ను గుర్తించి గొర్రెలు, మేకల యూనిట్లను ఏర్పాటుకు కూడా సబ్సిడీ పై రుణాలు అందజేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం వెయ్యి ఎకరాల్లో పశు గ్రాసం వేయడం జరిగిందని, మరో వెయ్యి ఎకరాలకు విస్తరించాలని సూచించారు. ప్రస్తుతం మండల వారీగా పశు గ్రాసం కోసం ప్రతిపాదనలు పంపారని, అన్ని మండలాల నుండి వారం లోగా నీటి వనరులు అందుబాటులో ఉన్న చోట ప్రతిపాదన లు పంపిస్తే ఉపాధి హామీ నిధుల నుండి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏ రకంగా లైవ్ స్టాక్ ను పెంచగలమో చర్చించి ప్రతిపాదనలతో రావాలని పశు వైద్య అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ అధికారి డా.వై.వి.రమణ, ముఖ్య ప్రణాళిక అధికారి బాలాజీ, డి.ఆర్.డీఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, ఆ శాఖ డిడి లు, ఏ.డి లు, మండల పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : రూరల్ మండలం కిష్టప్ప పేట ప్రాంతంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు ,శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సీసీ డ్రైన్లు సిసి రోడ్లు నిర్మాణము లు పూర్తిస్థాయిలో జరిగే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ స్థానిక నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఆసరా..

### - ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబాలకు, ఆసరాగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిదని వీటి ద్వారా ఎన్నో కుటుంబాలు సహాయం పొందుతున్నాయని శ్రీకాకుళం నియోజకవర్గ శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గార మండలం రామచంద్రపురం కి చెందిన గొలివి ప్రతాప్ కు వైద్యునిమిత్తం 10 లక్షలు ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి వచ్చిన ఎల్ ఓ సి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కటుంబాలకు, ఆర్థికంగా సహాయ పడేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయాయని, అటువంటి పరిస్థితి నేడు లేదని, తెలిపారు. ఈ సహాయం ద్వారా ఎన్నో జీవితాలు నిలబెడుతున్నాయని ప్రజల సంరక్షణ ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఋణాలు మంజూరులో సమన్యాయం ఉండాలి ...



శ్రీకాకుళం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : బిసిలకు కార్పొరేషన్ ద్వారా ఋణాలు మంజూరు చేసినట్లు ఎస్సి సామాజిక వర్గాల వారికి కార్పొరేషన్ ఋణాల మంజూరులో సమాన అవకాశాలు ఇవ్వాలి దళిత అడ్వకేట్ వై.చలపతిరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు మార్గదర్శకాలు విడుదల ఏప్రిల్ 11నుండి మే 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగనుంది.రాష్ట్రంలో ప్రభుత్వ సహాయంతో దళిత, బలహీన వర్గాల ప్రజలకు జనరిక్ మెడికల్ షాప్ లు ,ల్యాబ్, ఎలక్ట్రికల్ బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్, ఎలక్ట్రికల్ ఆటో, కార్లు , గూడ్స్ ట్రాక్ యూనిట్ ద్వారా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించే కార్పొరేషన్ రుణాలు నోటిఫికేషన్ జారీ చెయ్యడం పట్ల శ్రీకాకుళం జిల్లా దళిత అడ్వకేట్ ల బృందం ప్రతినిధి వై.చలపతిరావు హర్షం ,అభినందనీయం తెలిపారు .అయితే ప్రభుత్వ ఉత్తర్వులు చూస్తే దళితులు, బలహీన వర్గాల లబ్ధిదారులకు వ్యత్యాసం కనిపిస్తుందని. బీసీలు జనరిక్ మెడికల్ షాప్ పెట్టుకుంటే 8 లక్షలు ప్రభుత్వం ఇస్తే 4 లక్షల సబ్సిడీ 4 లక్షలు బెనిఫిసిరి కట్టుకోవాలి. కానీ ఎస్సీలకు ప్రభుత్వం 5 లక్షలు ఇస్తే 2 లక్షలు సబ్సిడీ 3 లక్షలు కట్టుకోవాలి. ఈ వ్యత్యాసంకనిపిస్తుంది ,ఖర్చు అందరికి ఒకేలా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపుతుందనే బావన కనిపిస్తుంది వీటిని తేడా లేకుండా సరిచేసి,దీనిపై పరిశీలన చేసి బిసిలకు ఇచ్చినట్లు ఎస్సిలకు సమాన అవకాశాలు ఇవ్వాలి, నేటికీ దళితులు ఆర్థికం, సామాజిక, రాజకీయం వెనుకబడుతూ వివక్షత , అంటరానితనం ఎదుర్కొనే ఉన్నారు . ఈ సెక్షన్ లో సెంటు భూమి లేని వారు అత్యధికులు, సామాజిక భవనాలు లేవు, ఊరుకీ దూరంగా స్మశాన వాటికలు సౌకర్యాలు కూడా నోచుకోలేక అవస్థలు పడుతున్నారు. ఇపుడిపుడే చదువుకున్న యువత ముందుకు వస్తున్న వారికి ఉపాధి అవకాశాలలో ముందుకు తోడ్పాటు కల్పించవలసిన ప్రభుత్వాలు రుణాలు ఇచ్చే చేయూత నివ్వడం మంచి పరిణామం . రుణాలలో సమాన అవకాశాలు కోసం పునరాలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

పలాస,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరారు.ఆటో ఫిట్నెస్ పరీక్షలు చేయించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నామని,ఈ సమస్యను పరిష్కరించాలని గురువారం ఆటో కార్మికులు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు విజ్ఞప్తి చేశారు. ఆటో యూనియన్ల గౌరవాధ్యక్షుడు,టీడీపీ నాయకుడు దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులంతా ఎమ్మెల్యే శిరీషను పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిశారు.ప్రస్తుతం ఆటో ఫిట్ నెస్ పరీక్షలు చేయించాలంటే ఎచ్చెర్ల వెళ్ళాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో రానుపోను రెండొందల కిలోమీటర్లు ఆటోతో ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు.అనివార్యకారణాల తో పరీక్ష వాయిదా పడితే ఇబ్బందులు అధికంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




## ఒంటి పూట బడులు శతశాతం అమలు జరపాల్సిందే

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్: :రాష్ట్రంలో అత్యధికంగా వేసవి ఉష్ణోగ్రతలు నమోదౌతున్న దృష్ట్యా అన్ని పాఠశాలల యాజమాన్యాలు శత శాతం ఒంటిపూట బడులు పక్కాగా అమలు జరిగేలా ప్రత్యేక దృష్టి నిలపాలని ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులతో పాటు శ్రీకాకుళం జిల్లా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో జారీచేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం చెప్పారు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇదే అంశంపై ఇటీవల ఆర్ సి నెంబర్ 30027/2/2023- ,పేరుతో రాష్ట్ర విద్యాశాఖ కూడా ఉత్తర్వులు జారీచేసిందని గుర్తు చేశారు,ఇప్పటికీ రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఈ ఉత్తర్వులు పాటించకుండా తొమ్మిది,పదో తరగతులకు ప్రత్యేక తరగతులు పేరిట రెండు పూటలు,అలాగే సాయంత్రం నాలుగు గంటలనుండి ఎనిమిది గంటల వరకు పరోక్షంగా తర గతులు నిర్వహిస్తున్నట్లు తమ కమిషన్ కు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు వివిధ ఫిర్యా దులు అంద జేస్తున్నారని చెప్పారు,ఈ తరగతులు నిర్వ హణపై రాష్ట్రంలో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవని,ఒంటి పూట బడులు అమలు జరపాల్సిందేనన్నారు,తమ కమిషన్ ఆదేశాలు,ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని పాఠశాలల యాజమా న్యాలపై, దేగకళ్ళతో పర్యవేక్షణ జరపడంతో పాటు ఆయా స్కూళ్ల గుర్తింపు రద్దుతో పాటు క్రిమినల్ చర్యలకు వివిధ సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు apscpcr2018@gmail.com నేరుగా ఫిర్యాదులు అందించాలని సీతారాం తెలిపారు

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు



ఆమదాలవలస, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్

ఆమదాలవలస మునిసిపాలిటీ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులకు చెందిన అభ్యర్థులు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని మునిసిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలిపారు. 69 యూనిట్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా 480 మంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. వీరందరి అర్హత పత్రాలను పరిశీలన చేసి, తుది నివేదికను సిద్ధం చేస్తామని తెలిపారు. అర్హుల జాబితాను ఎంపిక చేసి లబ్ధిదారులకు సమాచారం అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిధి: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబాలకు, ఆసరాగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిదని వీటి ద్వారా ఎన్నో కుటుంబాలు సహాయం పొందుతున్నాయని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గార మండలం రామచంద్రపురం కి చెందిన గొలివి ప్రతాప్ కు వైద్యునిమిత్తం 10 లక్షలు ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి వచ్చిన ఎల్ ఓ సి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కటుంబాలకు, ఆర్థికంగా సహాయ పడేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడు తుందని, గతంలో వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయాయని, అటువంటి పరిస్థితి నేడు లేదని, తెలిపారు. ఈ సహాయం ద్వారా ఎన్నో జీవితాలు నిలబెడుతున్నాయని ప్రజల సంరక్షణ ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## అన్న క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఆమదాలవలస, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో అన్న క్యాంటీన్ ను గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్న క్యాంటీన్లో పేదలకు రుచికరమైన భోజనాన్ని, టిఫిన్ అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, తాగు నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. క్యాంటీన్ లో టిఫిన్ పంపిణీ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంటీన్ పరిసరాల్లో మొక్కల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. పరిశీలనలో శానిటరీ సెక్రెటరీ బమ్మిడి సింహాచలం ఉన్నారు.

## గిజబ శివాలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామం లోని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహిం చిన అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆల య ప్రథమ వార్షికోత్సవం సందర్భం గా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ%శీ% సందర్భంగా మూడు రోజులు పాటు ప్రత్యేక పూజ కార్య క్రమాలను ఆలయ అర్చకులు బంకుపల్లి బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వార్షికోత్స వము ముగింపు సందర్భంగా బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణంనాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మండల శంకరరావు, మరడాన గౌరీశంకర్రావు, తదితరులు తెలిపారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న దొరబాబు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 3, (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి మద్ది దొరబాబు గురువారం వైయస్సార్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరారు. పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పి సాధ రంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వైపు ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు పోతుందని, ప్రజలు వీటిని గమనించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిజెపి వైపు పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి బిజెపిలోకి రావడానికి పలువురు నాయకులు, కార్యకర్తలు క్యూ కడుతున్నారని ఆయన అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ%శీ% గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన మద్ది దొరబాబు సేవలను పార్టీ వినియోగిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బోటు అనిల్ కుమార్, గుమ్మలక్ష్మీపురం బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి దివాకర్ రావు, అప్పలస్వామి, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, ఎంపీటీసీ నిమ్మక భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలి

**బొబ్బిలి, ఏప్రిల్ 3: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలో గల బట్టి వలస గిరిజన గ్రామంలో గురువారం పర్యటించి అక్కడ పాఠశాల, విద్య కు సంబంధించిన సమస్యలను ఆ గ్రామం ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు విజయగౌరి మాట్లాడుతూ 2019 లో పాఠశాల లేని ఆ గ్రామంలో ప్రజలే పూరిపాక వేసుకుని మా గ్రామానికి టీచర్ కావాలని అడిగారు.అప్పటిలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ని కలిసి కోరగా డెప్యుటేషన్ పై టీచర్ను నియమించారు.తరువాత పాఠశాల భవనం గురించి విజ్ఞప్తి చేయగా శాంక్షన్ చేస్తామని,స్థానాన్ని కూడా చూపించి,చివరకు6 సంవత్సరాలు గడిచినా పాఠశాల ఏర్పాటు చేయలేదని అన్నారు.ఇప్పటికైనా బొబ్బిలి కి కూతవేటు దూరంలో గల బట్టి వలస లో శాశ్వత పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేసి గిరిజన విద్య అభివృద్ధి కోసం బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు బేబీనాయనని కోరారు. ఇదే

## సబ్సిడీ రుణాలకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన



**సీతానగరం, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసు కున్న వారికి గురువారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు ధ్రువీకరణ పత్రాలు పరిశీలన నిర్వహించారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి త్రివిక్రమా రావు .ఈఓపిఆర్డి ఎం.ఎల్.ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ తదితర బ్యాంకుల సిబ్బందితో కలిసి సబ్సిడీ రుణాలు మంజూరు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను నిర్వహించారు బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి సుమారు 620 మంది దర ఖాస్తులు చేసుకున్నారని .అయితే మండలానికి ప్రభుత్వం 108 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ ప్రసాద్ .దరఖాస్తుల దాంతో పాటు బ్యాంక్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## బాడంగిలో రెండు చోట్ల చలివేంద్రం కేంద్రాల ఏర్పాటు



**బాడంగి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రెండు ప్రధాన కూడళ్లు వద్ద గురువారంసర్పంచ్ కండి రమేష్ చేతుల మీదుగా చలివేంద్రం కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన స్టేట్ బ్యాంకు వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రం వద్ద మాట్లాడుతూ బాటసారులు ద్విచక్ర వాహన దారులు బ్యాంకులకు వచ్చే ఖాతాదారులు విద్యార్థులకు అన్ని విధాల అందరికీ సౌకర్యంగా ఉంటుందని ఈ వేసవి లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి వారి దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రం కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బాడంగి గ్రామ టిడిపి పార్టీ యూత్ లీడర్ గుణుపూరు శ్రీనివాసరావు, స్టేట్ బ్యాంక్ మేనేజర్ బాడంగి గ్రామపంచాయతీ కార్యదర్శి వీఆర్వో మరియు సచివాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రజా సంస్థలను, కార్మిక చట్టాలను కార్పొరేట్లకి ధారాదత్తం చేస్తే ప్రతిఘటన తప్పదు



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 3 , మేజర్ న్యూస్ :** దేశ ప్రజా సంస్థలను, కార్మిక చట్టాలను కార్పొరేట్లకి ధారాదత్తం చేస్తూ కార్పొరేట్ల సేవలో మునిగిపోతున్న మోడీ విధానాలు మార్చుకోకపోతే తీవ్రమైన ప్రతిఘటన తప్పదనీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. గురువారం ఉదయం విజయనగరం పట్టణంలో భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి కె.ఎల్.పురంలో సిపిఐ దేశ వ్యాప్త పిలుపు లో భాగంగా కరపత్రాల పంచుతూ ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకి దేశసంపదలోని రైల్వేలు, విమానాశ్రయాలు, పోర్టులు, బొగ్గు గనులను, బి ఎఫ్ ఎన్ ఎల్ కారు చౌకగా అప్పజెప్తున్నారని విమర్శించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసీ సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలను, పౌర హక్కులను కాలరాస్తున్నారు. రాష్ట్రంలో లక్షలాది అసంఘటితరంగంలో లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్న కార్మికులు, వివిధ ప్రభుత్వ స్కీములలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కల్పించకుండా వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని, అందుకే అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీమ్ వర్కర్లను, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రములో కూటమి ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పు పైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీకరించిందన్నారు. వర్కర్స్ నియామకం తొలగింపుల్లో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు దారాదత్తం చేసే నిర్ణయాలు చేసే కుట్రలో ఉందన్నారు. భారతదేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసి సాధించినటువంటి కార్మిక చట్టాలను రూపుమాపి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కార్మికులని కట్టుబానిసలుగా మార్చే దుర్మార్గాలకి పాల్పడుతున్న దన్నారనీ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు భగత్ సింగ్ స్ఫూర్తితో భారత కమ్యునిస్టు పార్టీ ( సిపిఐ ) దేశవ్యాప్తంగా కార్మికవర్గంలో రాజకీయ చైతన్యాన్ని కలిగించేందుకు రాజకీయ ప్రచార జాతా నిర్వహిస్తున్నదన్నారు. కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని బుగత అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు మరింత కఠిన చర్యలు చేపట్టాలి: విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్



**రామభద్రపురం , ఏప్రిల్ 3 , మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ ఐపీఎస్ ఏప్రిల్ 3న రామభద్రపురం. పోలీసు స్టేషను సందర్శించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికారులు రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి కి స్వాగతం పలకగా, డీఐజీ పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, స్టేషను ప్రాంగణంను పరిశీలించి, నూతనంగా అభివృద్ధి పరిచిన వాహనాల షెడ్ ను డీఐజీ గోపీనాథ్ జట్టి ప్రారంభించారు. పోలీసు స్టేషన్ లోని రిసెప్షన్, గదులను పరిశీలించి, రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేశారు. మహిళా సంరక్షణ పోలీసులతో డీఐజీ మమేకమై శక్తి యాప్ గురించి క్షేత్ర స్థాయిలో ఆవాగ హన కల్పించాలని, ఆపద సమయాల్లో శక్తి ఉపయోగించి, పోలీసుల సహాయం ఏవిధంగా రక్షణ పొందాలో ప్రజలకు ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులకు వివరించాలన్నారు. గంజాయి నియంత్రణకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలను మరింత విస్తృతంగా వాహన చేపట్టాలన్నారు. బోర్డరింగ్ పోలీసు స్టేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి, నేరాల సమీక్షించి, నేరాల నియంత్రణకు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని అధికారులను డీఐజీ ఆదేశించారు. గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై లోతైన విచారణ జరపాలని, గంజాయి వ్యాపారంతో ఏవైనా ఆస్తులు సంపాదిస్తే వారి ఆస్తులను అటాచ్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతల సమస్యలు వచ్చే అంశాలను ప్రాథమిక స్థాయిలో గుర్తించి, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, దేవతా మూర్తులు, ప్రముఖుల విగ్రహాల భద్రతకు చర్యలు చేపట్టాలని, నిఘా పెట్టాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటి పరిరక్షణకు స్థానికులతో రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను డీఐజీ ఆదేశించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణను దృష్టిలో పెట్టుకొని వారికి రక్షణగా నిలిచే చట్టాల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీల్లో రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి వెంట జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, రామభద్రపురం ఎస్సై ప్రసాదరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి పనులను పరిశీలించిన ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 3,మేజర్ న్యూస్:** ప్రభుత్వం గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందని నాగూరు ఎంపిటిసి సభ్యులు, అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో మండల పరిధిలోని దత్తివలస గ్రామము నుంచి కారివలస గ్రామం వరకు నిర్మాణం చేపడుతున్న రహదారి పనులను గురువారం ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ దత్తివలస గ్రామము నుంచి కారివలస గ్రామం వరకు కాలువ గట్టుపై రహదారి నిర్మాణం చేపట్టడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు.ఈ మేరకు ఉపాధి హామీ పథకం నిధులను రహదారి నిర్మాణంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.రహదారి నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులకు సూచించారు.అదే విధంగా పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ పథకం అధికారులకు ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు కోరారు.

# 6న శ్రీసీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం



**గరుగుబిల్లి , ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భ ముగా ఈనెల 6వ తేదీన తోటపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీసీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవమును ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాటు చేస్తున్నా మని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. ఈమేరకు ఉదయం శ్రీరామ సుప్రభాతసేవ, ఆరాధన మంగళశాసనములు ,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీఅఖి లాండకోటి బ్రహ్మాండ నాయకులు పురాణ పురుషోత్తముడు, వేదాంత వేద్యుడు, దేవాదిదేవుడైన, శ్రీసీతా రామ స్వామివారి కళ్యాణ మహోత్స వమును ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో రుత్వికులు అతి వైభవంగా నిర్వ హించడం జరుగుతుందని దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీస్వామివారికి, అమ్మవారికి , ఉత్సవమూర్తులకు మరియు అర్చకస్వాములకు ,దీక్షవస్త్రములు, మరియు పూజా సామాగ్రిని బొబ్బిలికి చెందిన జయంతి మోహన వెంకటశేషాచలపతిరావు, లక్ష్మి దంపతులు అందజేస్తున్నారని తెలిపారు.భక్తులు తమ గోత్రనామా లతో శ్రీస్వామి వారి కళ్యాణం జరిపించుకోదలచిన వారు 500 రూపాయలు నగదును దేవస్థానం అధికారులకు చెల్లించి శ్రీ స్వామివారి కళ్యాణం జరిపించుకోవాలని కోరారు.కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించాలని ఈవో సూర్యనారా యణ పేర్కొన్నారు.

# దాడి తల్లి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు



**బొబ్బిలి, ఏప్రిల్ 3: మేజర్ న్యూస్:** పట్టణం లో నేరం నియంత్రణ కోసం సిసి కెమెరా లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ విజయనగరం జిల్లా పోలీస్ సూపరిం డెంట్ అయిన శ్రీ వకుల్ జిందాల్ ఆదే శాలపై, బొబ్బిలి పట్టణ సిఐ కె. సతీష్ కుమార్, బొబ్బిలి పట్టణము మరియు మండల పరిధిలో వివిధ సందర్భాలలో, నేర నియంత్రణలో భాగంగా సీసీ కెమెరాలు యొక్క ఆవశ్యకత గురించి తెలియజేసారు. కెమెరాల ద్వారా కొత్త వ్యక్తులను అనుమానాస్పద వ్యక్తులను సకాలంలో గుర్తుపట్టే విధంగా తద్వారా వివిధ నేరములు నియంత్రించడంలో వాటి యొక్క ఉపయోగముల గురించి తెలియజేశారు. దానికి అనుగుణంగా, నేడు బొబ్బిలి మున్సిపాలిటీలో గల, దాడితల్లి కోలనీ కి చెందిన ప్రజలు మరియు పెద్దలు, తమ కాలనీ నందు ఎనిమిది సిసి కెమెరా లను అమర్చుకోవడం అయినది.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత భోజనం అందజేసిన బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ

**టెక్కలి ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆకలి తీర్చాలని ఆలోచనతో బుధవారం టెక్కలి అభయం ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు చేతుల మీదగా ఆహార పొట్లాలను అందజేసి వారి ఆకలి తీర్చారు. ఆకలితో ఉన్న ఆ ఆహారం పొట్లాలను అందుకున్న తరువాత వారి కళ్ళల్లో సంతోషాన్ని చూసి అధ్యక్షులు రాంజీ ఆనందపడ్డారు. పేదవాళ్ళకి ప్రతిరోజు ఆహారం అందించాలనే మంచి మనసుతో ఈ అభయం ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన సభ్యులకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి నీతింటి రాజారావు, ఉపాధ్యక్షులు ఉమాబాబు తదితరులు పాల్గొన్నారు.

# నవ ధాన్య సాగు - నేల తల్లికి బాగు




**సీతానగరం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** మండలంలో వ్యవసాయ శాఖ - రైతు సాధికార సంస్థ ఆధ్వర్యం లో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ( ఎ పి సి ఎన్ ఎఫ్) ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025-2026 ను వ్యవసాయ అనుబంధ శాఖలు . వెలుగు శాఖల అధికారులతో ప్రకృతి వ్యవసాయంపై సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజనల్ టీం మాట్లాడుతూ బహుళ పంట విధానాన్ని అమలు చేసుకోవాలి అని తెలిపారు. అలానే నవధాన్య సాగుకు వెలుగు సంఘం నుండి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది అవసరం అగు సహాయం తీసుకోవాలి అని తెలియచేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వ్యవసాయ వెలుగు శాఖల మధ్య సమన్వయం పాటిస్తూ రైతులకు ప్రకృతి వ్యవసాయం అలవాటు చేస్తూ రైతుల నికర ఆదాయం పెరిగేటట్టు చేయాలి అని తెలిపారు, ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఉద్యాన పంటలలో జీడి మరియు మామిడి పంటలు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించడం వలన అధిక ఉపయోగం ఉంటుంది అని తెలియచేశారు. ఎ పి సి ఎన్ ఎఫ్ అధికారులు మాట్లాడుతూ పి ఎం డి ఎస్ ( నవ ధాన్య) ( ప్రీ మొన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతి గురించి వివరించారు, ఈ సందర్భంగా 30 రకాల విత్తనాలు సుమారు 12 కేజీలు తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పొలంలో జల్లుకొని 45 రోజుల తర్వాత భూమిలో దున్నుకోవడం వలన భూమిలో అధిక స్థాయిలో సూక్ష్మజీవులు పెరిగి నేల ఆరోగ్యం బాగు అవుతుంది అని, అలానే భూమిలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది అని, అలానే కలుపు మొక్కలు ఉధృతి తగ్గుతుంది అని, పురుగుని తట్టుకొని పెరిగే శక్తి కి మొక్కకు పెరుగుతుంది అని మరియు వానపాములు సంఖ్య పెరుగుతుందని, అలానే మిత్ర , శత్రు పురుగుల నిష్పత్తి అనుకూలంగా ఉంటుంది అని తెలియచేశారు. ఈ పి ఎం డి ఎస్ లో ఎనిమిది రకాలు పంట విత్తనాలు అయిన పచ్చిరొట్ట పంటలు అయిన జీలుగు కట్టెలు పిల్లిపేసర , అపరాలు పంటలు అయిన మినుము పెసర లాంటి పంటలు, నూనె గింజ పంటలు నువ్వులు, ఆకు కూర విత్తనాలు, తీగ రకాలు అయిన బీర, దుంప రకాలు మరియు చిరు ధాన్యాలు కి సంబంధించి విత్తనాలు ఉండేలా చూసుకోవాలి అని తెలియచేశారు. అలానే వరి పంట లో ప్రకృతి వ్యవసాయం విధానంలో ఎలా చేయాలో అనేది తెలియచేశారు. ఈ సందర్భంగా నారు మడికి 25 రోజుల ముందు ఈ పి ఎం డి ఎస్ విత్తనాలు వేసుకోవడం తర్వాత నారుమడిలో బీజామృతం తో విత్తనశుద్ది చేసుకోవాలి అని, నాట్లు సమయంలో నారు శుద్ధి, కొనలు తుంచడం, కాలిబాటలు తీయడం, రక్షక మరియు ఎర పంటలు వేసుకోవడం చేయాలి అని, నాటిన తర్వాత ప్రతి 15 రోజులకు ద్రవ జీవామృతం పాలుపోసుకొని దశ వరకు వేసుకోవడం వలన పురుగు మరియు తెగులు ఉధృతి తగ్గుతుంది అని తెలియచేశారు, అలానే వరి పంటలో అగ్గి తెగులుకు మారేడు పత్ర కషాయం, కాండం తొలుచు పురుగు కు అగ్ని హస్త్రం, ఆకు ముడతకి బ్రమస్త్రం, పచ్చ పురుగు కు నీమ్హస్త్రం, సుడిదోమ కి తూటికాడ కషాయం ఉపయోగ పడతాయి అని తెలిపారు. అలాగే వరి నేరుగా విత్తే పద్ధతిలో పి ఎం డి ఎస్ పద్ధతిలో పెసర, మినుము మరియు ఉలవ చెరో 500 గ్రాములు, బెండ, గోంగూర , నువ్వులు మరియు ముల్లంగి వేసుకోవడం వలన భూమి సారం పెరుగుతుంది అని తెలియచేశారు. మండలంలో గల ప్రతి రైతు సేవ కేంద్రం నందు నవధాన్య కిట్లు అందుబాటులో ఉంటాయి అని, కావలసిన రైతులు తీసుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ హేమ సుందర్ , ఆర్ టి ఎల్ కె. ప్రకాష్ రావు.పి ఏ ఓ కె. శ్రీనివాసులు , ఉద్యాన అధికారి ప్రత్యూష భాను.ఎ పి ఎం వెలుగు , శ్రీరాములు డి పి పి మానస , ఎన్ ఎఫ్ ఎ ( మార్కెటింగ్) వై. తిరుపతి, ఎ పి సి ఎన్ ఎఫ్ ( మండల ఇంచార్జ్) ఎన్. గంగరాజు, ఎ పి సి ఎన్ ఎఫ్ (ఎం టి) వై. శ్రీరాములు, ఎం ఎస్ ఓ బి ( ప్రెసిడెంట్) జి. ప్రమీల, ఎం ఎస్ ఓ బి ( వైస్ ప్రెసిడెంట్) ఎ. శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులు, వెలుగు వి ఓ ఏ లు మరియు ఎ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ యజమానుల సమక్షంలోనే రీ సర్వే



**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** భూ యజమానుల సమక్షంలోనే రీ సర్వేను పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. గురువారం పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామంలో రెండవ విడతలో జరిగిన రీసర్వే అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పీఓ భాగస్వామ్యమై, రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులకు ముందుగా నోటీసులు అందించి వారి సమక్షంలోనే రోవర్ సహాయంతో ఖచ్చితమైన హద్దు లను నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. సర్వేలోని లోపాలు, ఇబ్బందు లను సవరించుకునేందుకు ఇది చక్కని అవకాశమని తెలిపారు. రీసర్వే గ్రామ సభకు హాజరై, రికార్డులను స్పష్టంగా సరిచూసుకోవాలని, అవసరమైన సవరణలు చేయాలని పీఓ సిబ్బందిని ఆదేశించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో తహశీల్దార్, ఉప తహశీల్దార్, మండల సర్వేయర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హోమములు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 3,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్ర భాతసేవ, కాకడ హారతి,తది తరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీఅనగా దేవి సహిత జైగురు దత్తహెూమంలు కార్యక్రమ మును వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహిం చారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శీ%ను అందజేయడం జరిగిం దని తెలిపారు. అదే విధంగా ఉప కార చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు, ఎస్ ఎస్ ఎల్ వి ఎస్ క్రియేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరి గింది. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదంను స్వీకరించారు.

# 20 కుర్చీలను అందజేసిన ఉపాధ్యాయులు



**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్):** మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది కూర్చునేందుకు సరిపడా ఫర్నిచర్ లేకపోవడంతో దీనిని గ్రహించిన కొందరు ఉపాధ్యాయులు, తమ ఔదార్యాన్ని చూపించారు. ఈ మేరకు ఎం ఆర్ సి కి తమ సొంత ఖర్చులతో 20 కుర్చీలను అందజేశారు. కుర్చీలను అందజేసిన వారిలో కొండ గౌర్రి సుబ్బమ్మ, కొండ గౌర్రి కళ్యాణి, బిడ్డిక జయసుధ, గజపతి ఝాన్సీ రాణి, పువ్వుల ధనలక్ష్మి,కద్రక త్రివేణి, షేక్ అఫీజా, ఊయక గౌరీ శంకర్రావు, గౌడ్ కృష్ణ చైతన్య, కద్రక శేఖర్, జీలకర్ర సుబ్బారావు, గజపతి రామకృష్ణ,లు ఉన్నారు. ఈ మేరకు వారందరికీ మండల విద్యాశాఖ అధికారి 1, 2 మరియు వారి సిబ్బంది పై ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీపురంలో తాగునీటికి కష్టాలు



**సీతానగరం, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** మండలం లక్ష్మీపురం గ్రామంలో జలజీవన్ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీరు కోసం ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసినప్పటికీ, సువర్ణముఖి నది తీరానికి 100 మీటర్ల దూరంలో గల గ్రామంలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు లేక గత్యంతరం లేని పరిస్థితిలో మురుగు నీరు పోయేందుకు ఏర్పాటు చేసిన కాలువలో త్రాగునీరు పైపులైను ఉండటం వల్ల ఆ నీరునే గ్రామస్తులు కొన్నిచోట్ల పట్టుకోవాల్సిన దుస్థితి దాపురించిందని, త్రాగునీటిలో మురికి నీరు కలిసిపోవడంతో ఆ కలుషిత నీరును తాగడం వలన ప్రజలు అనారోగ్య పాలవుతు న్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్థులు పువ్వల రాము,డి, మోహన రావు, శ్రీను తదితరులు కోరుకుంటున్నారు.

# క్లాప్ మిత్రాలకు సేఫ్టీ కిట్స్ పంపిణీ



**బాడంగి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** బాడంగి సచివాలయంలో గురువారం మండల కేంద్రంలో పనిచేస్తున్నటువంటిక్లాప్ మిత్రా లకి సేఫ్టీ కిట్స్ ను సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రం చేసి గ్రామ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్ లు వారు కూడా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వారందరికీ సేఫ్టీ కిడ్స్ ను అందిస్తుందని వాటిని వారంతా సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం ధనుంజయ నాయుడు వీఆర్వో ఆర్ వెంకటరమణ సచివాలయ సిబ్బంది వ్యవసాయ సహయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి మహిళా లక్షాధికారి కావాలి: శ్యామ్‌ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** జిల్లాలోని స్వయం సహాయక బృందాల్లోని ప్రతి మహిళ లక్షాధికారి కావాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఏపీడీలు, ఏపీఎంలను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 2 లక్షల 30 వేల మంది మహిళా సభ్యులు ఉండగా, వారిలో సగానికి పైగా లక్ష లోపు వార్షికాదాయం ఉందని అన్నారు. అటువంటి వారిని గుర్తించి, వారితో అనుకూలంగా ఉండే వ్యాపారాలను చేపట్టి ప్రతి మహిళను లక్షాధికారునిగా తీర్చిదిద్దాలని అన్నారు. ఇందుకు ఎస్.హెచ్.జీ నిధులే కాకుండా డీఆర్డిఎ – వెలుగు సంస్థల నుంచి సహకారం పొందవచ్చన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళా వ్యాపారవేత్త రావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆర్థిక సం.లో ఎంత మంది లక్షాధికారులు, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దదానికి అవకాశం ఉందో ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. అందులో ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ దిశగా ప్రగతిని కనబరచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీలో చెరువు గట్లపై కొబ్బరి, పనస వంటి మొక్కల పెంపకం చేసుకునేందుకు వీలుందని, ఫలసాయం నుంచి వచ్చే ఆదాయాన్ని మహిళలు ఆర్జించవచ్చని అన్నారు. గ్రామ పంచాయతీ చెరువుల్లో చేపల పెంపకం చేపట్టవచ్చని, తద్వారా చెరువులు బాగుపడటంతో పాటు మత్స్యసంపద వలన అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సామాజిక మరుగుదొడ్ల నిర్వహణను ఆసక్తి ఉన్న మహిళలతో రుసుమును వసూలు చేస్తూ నిర్వహించుకునే సౌలభ్యం ఉందన్నారు. అలాగే పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, పశువులు, కోళ్ల పెంపకంతో అధిక ఆదాయం లభించగలదని కలెక్టర్ గుర్తుచేశారు.

జీడి, పసుపు పంటల సాగుతో అధిక ఆదాయం వస్తుందని, జీడి పరిశ్రమకు అవసరమైన జీడి పిక్కలు కొనుగోలు, గిరి బజారు ద్వారా మహిళలు తయారు చేసిన వస్త్ర, ఇతర సామాగ్రి విక్రయాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన స్కూల్ యూనిఫారాలను తయారుచేయడం ద్వారా అధిక ఆదాయం సమాకూరుతుందని వివరించారు. మార్కెట్ లో ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తయారుచేసి విక్రయించడం వలన ప్రతి మహిళ లక్షాధికారి కావచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు తగిన శిక్షణ, ముందస్తు ప్రణాళిక కచ్చితంగా ఉండాలని తేల్చి చెప్పారు. ఆర్సేటి ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ఉచితంగా శిక్షణ పొందవచ్చని, మహిళా సంఘాలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకొని ప్రగతిని సాధించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – వెలుగు పథక సంచాలకులు సుధారాణి, వై.సత్యంనాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్.మన్మధరావు, ఐటీడీఎ ఏపీఓ మురళిమోహన్, ఏపీడీలు, ఏపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో జిల్లా వైద్యారోగ్యశాఖకు గుర్తింపు తీసుకురావాలి




**పార్వతీపురం,ఏప్రిల్3, మేజర్ న్యూస్ :** అంకిత భావంతో పనిచేసి మెరుగైన ఫలితాలు అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు కార్యా లయ సిబ్బందికి సూచిం చారు. ఆరోగ్య కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు,సిబ్బందికి గురువారం సమావేశం నిర్వహించి ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ప్రజారోగ్యం దృష్ట్యా జిల్లాలో చేపడుతున్న ప్రతీ కార్యక్రమానికి సంబంధించిన ప్రగతి నివేదికలను ఎప్పటికపుడు సిద్ధం చేసి సకాలంలో అందజేయా లన్నారు. తద్వారా వెనుకంజలో ఉన్న ఆరోగ్య కేంద్రాలను గుర్తించి అందుకు గల కారణాలపై విశ్లేషణ జరిపి పని తీరును మెరుగు పర్చవచ్చని తెలిపారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును తీరును పర్యవేక్షించాలన్నారు. ఈ క్రమంలో మాతా,శిశు వైద్య సేవలు,టీకా నిర్వహణ, అసంక్రామిక వ్యాధుల సర్వే(ఎన్సీడి), టిబి,లెప్రసీ,స్కూల్ హెల్త్,స్వచ్ఛ ఆంధ్ర తదితర ఆరోగ్య కార్యక్రమాలు జిల్లాలో పకడ్బందీగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేసి,సంబంధిత పోర్టల్స్,యాప్ ల నమోదు తీరును పరిశీలించాలని ప్రోగ్రాం అధికారులు,సిబ్బందికి సూచించారు. ఎక్కడైనా వ్యాధులు గుర్తిస్తే ఎపిడెమిక్ సెల్ అక్కడ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉండాలన్నారు. అందరూ సమయపాలన పాటిస్తూ మెరుగైన పనితీరు కనబర్చాలన్నారు.

ఈ కార్యక్ర మంలో డిఐఓ డా ఎం. నారాయ ణరావు,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డా పిఎల్. రఘుకుమార్,డా ఎం.వినోద్ కుమార్,సూపరింటెండెంట్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ

## జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 03 , మేజర్ న్యూస్ :** అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న గృహాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎం.ఎస్.నెం.30 విడుదల చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ తెలిపారు. ఆర్.సి.సి. లేదా ఆస్‌బెస్టాస్ పైకప్పులతో ఇటుక గోడలతో నిర్మించిన ఇళ్లను మాత్రమే క్రమబద్ధీకరణ చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా సొంత ఇంటి స్థలం లేనివారు మాత్రమే యీ క్రమబద్ధీకరణకు అర్హులని పేర్కొన్నారు. లబ్ధిదారు కుటుంబంలోని ఏ ఒక్కరూ గతంలో రాష్ట్ర/ కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ పథకాల ద్వారా లబ్ధిపొంది వుండరాదని తెలిపారు. కుటుంబంలోని మహిళా సభ్యురాలు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులని వివరించారు. అక్టోబరు 15, 2019 నాటికి ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే ఈ క్రమబద్ధీకరణకు అర్హులని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద బి.పి.ఎల్., ఏపిఎల్ కుటుంబాల్లోని అర్హత గల వ్యక్తులకు 150 గజాల వరకు డి-పట్టాతో పాటు కన్వేయన్సు డీడు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.(పట్టా జారీచేసిన తేదీ నుంచి రెండు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత అనుమతించదగిన హక్కులతో) రిజిస్ట్రేషన్ కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. 151 నుంచి 300 గజాల వరకు భూమిని క్రమబద్ధీకరించడానికి బి.పి.ఎల్.కుటుంబానికి ప్రాథమిక భూమి విలువలో 15శాతం ధర చెల్లించిన మీదట క్రమబద్ధీకరిస్తారు. ఈ కేటగిరీకి చెందినవారు రిజిస్ట్రేషన్ ఛార్జీలు 50శాతం చెల్లించాల్సి వుంటుందన్నారు. ఏ.పి.ఎల్. కుటుంబాల వారు 15శాతం ధర చెల్లించి భూమిని క్రమబద్ధీకరించుకోవచ్చని అయితే వారు సాధారణ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి వుంటుందన్నారు.

301 నుంచి 450 గజాల వరకు భూమిని క్రమబద్ధీకరించేందుకు బి.పి.ఎల్. కుటుంబాల వారు భూమి ప్రాథమిక విలువలో 100 శాతం చెల్లించాల్సి వుంటుందని, అదే ఏపిఎల్ కుటుంబాల వారు క్రమబద్ధీకరించుకొనేందుకు 200శాతం భూమి విలువను చెల్లించాల్సి వుంటుందన్నారు. బిపిఎల్ కుటుంబాల వారు 50 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీని, ఏపిఎల్ కుటుంబాల వారు సాధారణ రిజిస్ట్రేషన్ ఛార్జీలను చెల్లించాల్సి వుంటుందన్నారు.

450 ఆపై గజాల భూమిని క్రమబద్ధీకరించేందుకు బిపిఎల్, ఏపిఎల్ కేటగిరీల వారు ఎవరైనా ప్రాథమిక భూమి విలువలో 5 రెట్లు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి వుంటుందని తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం సాధారణ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి వుంటుందన్నారు. ఫీజు చెల్లించని బి.పి.ఎల్, ఏ.పి.ఎల్. కుటుంబాలను స్థలాల నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు.

# 6న రామతీర్థంలో శ్రీ సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు





**నెల్లిమర్ల, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ సీతారాముల కల్యాణం ఈనెల 6న అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ లాంఛనాలతో ఇక్కడ స్వామి వారి కల్యాణం జరిపిస్తారు. కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమర్పించనున్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు నిర్వహించే కల్యాణ మహోత్సవానికి దేవాదాయ శాఖ అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. రామతీర్థంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఉగాది నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆ రోజు కల్యాణ మహోత్సవానికి సంబంధించిన అంకురారోపణ కార్యక్రమం అర్చకులు జరిపించారు. ఈ నెల 6వ తేదీ శ్రీరామనవమి పర్వదినం నాడు ఉదయం 10.30 గంటలకు సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. దేవస్థానం పరిధిలోని కల్యాణ మండపంలో కల్యాణం జరిపించనున్నారు. శ్రీరామచంద్రస్వామి వారికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, ఫలరసాలు, సముద్ర, నదీ జలాలతో అత్యంత వైభవంగా శ్రీసీతారామలక్ష్మణులకు అష్టకలశ స్నపన మహోత్సవం అర్చకులు జరిపిస్తారు. అనంతరం పల్లకిలో స్వామి వారిని మేళతాళాలతో ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకెళ్తారు. ఉదయం 10.30 గంటలకు అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం జరిపిస్తారు. కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పట్టువస్త్రాలు సమర్పిస్తారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించే సీతారాముల కల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని, స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ ఈఓ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## ఐవిఆర్ యస్ కాల్స్‌పై ఎండీఓ భాస్కరరావు మాటామంతీ.!



**మెరకముడిదాం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె.భాస్కర రావు గురువారం గోపన్నవలస గ్రామం లో పించదారులతో "మాటా మంతీ" కార్యక్రమంను నిర్వహించారు. పింఛన్లు పంపిణీ చేసిన ఉద్యోగులపై పింఛను దారుల నుండి వచ్చే స్పందన ను తెలుసుకొనేందుకు ప్రభుత్వం ఐవిఆర్‌యస్ పోన్‌కాల్స్ కార్యక్రమం చేపట్టింది. పింఛన్లు పారదర్శకంగా ఇస్తున్నారా ! లేదా అని తెలుసుకోవడం కోసం నేరుగా పించను దారులకే ఈ పోన్ కాల్స్ ను చేస్తున్నారు. ఈ ఫోన్ కాల్స్ లో ముఖ్యంగా పింఛన్లు పంపిణీ చేసిన అధికారులు సత్ప్రవర్తన గురించి పింఛన్దారులను అడగడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగానే మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కర్ రావు గురువారం గోపన్నవలస గ్రామం సందర్శించి పింఛన్దారులతో" మాటా మంతీ "కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పింఛన్దారులతో ఆయన మాట్లాడారు పింఛన్ అందుతున్న విధానంపై వారి నుండి అడిగి తెలుసుకున్నారు.

## సామూహిక శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 3, (మేజర్ న్యూస్):** గుమ్మ లక్ష్మీపురం మండలం, గుణద గ్రామానికి చెందిన శ్రీ లలిత విద్యా గణేశపీఠం (ఆశ్రమం) ఆధ్వర్యంలో ఈనెల 6న నిర్వహించనున్న శ్రీ సీతారామ కళ్యాణం సామూహిక శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవానికి మండలంలో ఉన్న భక్తులందరూ హాజరు కావాల్సిందిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల తాసిల్దార్ నిమ్మల శేఖరం కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 6న శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు దైవజ్ఞుడైన వేద పండితుల మహోత్తరమైన సామూహిక శ్రీ సీతారామ కళ్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ మేరకు భక్తులందరూ ఆరోజు ఆ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహానికి పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నిర్వాహకులు శంకర్రావు మాస్టారు, వడ్లమాని మారుతి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేశారు

### సిండికేట్ దారులకు జేబులు నింపుతున్న ప్రభుత్వ నూతన మద్యం పాలసీ

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ



**బొబ్బిలి ఏప్రిల్ 03: మేజర్ న్యూస్:** మద్యం షాపుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను. గ్రామ పట్టణాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను నిర్మూలించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టినటువంటి నూతన మద్యం పాలసీ విధానంలో ఉన్నటువంటి నిబంధనలను అమలు చేయకుండా మద్యం షాప్ యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి వారి ఇష్టానుసారంగా బార్ షాపులకు రెస్టారెంట్లకు బెల్ట్ షాపులకు మధ్యాన్ని సరఫరా చేస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపులను నియంత్రించవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉన్నారని దీనినే ఆసరాగా తీసుకొని మద్యం షాప్ యాజమాన్యాలు మంచి బ్రాండ్లను ఎక్కువ ధరలకు బయట వ్యక్తులకు విక్రయించి నాసిరకం మద్యాన్ని మద్యం వినియోగదారులకు విక్రయించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి నాయకులు గత ప్రభుత్వం సరఫరా చేసిన మద్యం మద్యంపై సంచలన ఆరోపణలు చేసిన ఈ కూటమి ప్రభుత్వం నేతలుకు ప్రస్తుతం బొబ్బిలి పట్టణంలో మద్యం షాపుల్లో జరుగుతున్నటువంటి అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు . ఇకనైనా పట్టణాల్లో గ్రామాల్లో నిర్వహిస్తున్నటువంటి బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయునికి నిత్యావసర సరుకులు పంపిణీ

**- ఆపదసేవే, మాధవ సేవ**
**- రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు**



శ్రీకాకుళం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్: ఆపదసేవే, మాధవ సేవని, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు గురువారం అన్నారు. స్థానిక పిఎన్ కోలనీ వినాయకుని ఆలయ ప్రాంగణములో ప్రైవేట్ ఉపాధ్యాయులు కరకవలస.సంతోష్ సాగర్ కు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మాట్లాడుతూ స్థానిక ఠాగూర్ పబ్లిక్ పాఠశాలలో మాథెమాటిక్స్ ఉపాధ్యాయులుగా సేవలందిస్తూ కొన్ని నెలల క్రిందట జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడి ఇంటికే పరిమితమయ్యారని, వీరి కుటుంబ పరిస్థితి అంతంతమాత్రమే కావటంతో ఈ విషయాన్ని ఆముదాలవలసకు చెందిన చందు, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్ కు తెలియజేయడంతో ఆయన పెట్టిన వాట్స్ ఆప్ స్టేటస్ కు స్పందించి నగరానికి చెందిన సుసరాపు శ్రీలత, దాసరి రవికుమార్, స్టేట్ బ్యాంకు అసోసియేట్ నల్ల. గౌతమి అందించిన సహకారంతో సుమారు మూడు నెలలకు సరిపోయే సరుకులు, 26 కేజీల బియ్యంతోపాటు సేకరించిన కొంత నగదునిసైతం అందించి ఆదుకోవటం హర్షణీయమన్నారు. ఆపదలో ఉండేవారిని ఆదుకోవటమే, నిజమైన మానవత్వమన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు నగదుని అందించిన జగన్ మోహన రావుకు, నేటి దాతలకు పేరు పేరునా కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నేటి దాతలు సుసరాపు శ్రీలత, దాసరి రవికుమార్, స్టేట్ బ్యాంకు అసోసియేట్ నల్ల.గౌతమి, ఆలయ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్, సేవకులు ఉర్లం.శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# స్పాట్ వాల్యుయేషన్ నుంచి డీఈఓ అవుట్

**- కలెక్టర్ తో ఉపాధ్యాయ సంఘాల చర్చలు సఫలం**
**- తిరుమలచైతన్యపై చర్యలకు హామీ**
**- ఫలించిన ఐక్యవేదిక పోరాటం**



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్:

దాదాపు 15 రోజుల నుంచి ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటం ఫలించింది. వారికి తాత్కాలిక ఊరట లభించింది. ఇన్నాళ్లు తనకు ఎదురు లేదని భావించిన డీఈఓకు ఎదురుదెబ్బ తగిలింది.

వివరాల్లోకి వెళితే...

ఉపాధ్యాయ సంఘాలతో కలెక్టర్ ఛాంబర్ లో ఎన్జీఓ సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం సమక్షంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ నిర్వహించిన చర్చలు ఫలించాయి. ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కుప్పిలి మోడల్ స్కూల్ ఘటన వెనుక కేవలం ఇద్దరు ఉపాధ్యాయుల హస్తం మాత్రమే ఉందని, వారిని మినహాయించి మిగతా వారందరి మీద ఉన్న సస్పెన్షన్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. డీఈఓను విధుల నుంచి తప్పించాలని ఐక్యవేదిక చేసిన డిమాండ్ మీద కూడా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పదో తరగతి స్పాట్ వాల్యూషన్ నుంచి తిరుమలచైతన్యను తప్పించారు. స్పాట్ నిర్వహణ బాధ్యతలను ఆర్జేడీకి అప్పగించారు. ఇద్దరు ఉపాధ్యాయుల మీద తప్ప మిగతా అందరి మీద క్రిమినల్ కేసును కూడా ఎత్తివేస్తామని భరోసా ఇచ్చారు. తిరుమలచైతన్య మీద కమీషనర్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోందని, దాని ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. విద్యార్థులకు కూడా న్యాయం చెయ్యాలన్న ఉపాధ్యాయుల విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమావేశం అనంతరం ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ కలెక్టర్ తో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి అని తెలిపారు. నేటి నుంచి జరగనున్న స్పాట్ కు హాజరవుతామన్నారు. తమ పోరాటానికి సహకారం అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. తిరుమలచైతన్యపై చర్యలు తీసుకునే వరుకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. కలెక్టర్ తో నిర్వహించిన చర్చల్లో ఉపాధ్యాయ ఐక్యవేదిక ప్రతినిధులు తంగి మురళి, చౌదరి రవీంద్ర, రమణ, బోనేల రమేష్, మామిడి శ్రీరామ్మూర్తి, సీర రమేష్ తదితరులు పాల్గొన్నారు

**నియోజవర్గ అభివృద్ధికి సంబంధించి వివిధ**

# శాఖలతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్:

నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ఏ విధంగా దోహదపడతాయి అనే అంశంపై చీఫ్ ప్లానింగ్ ఆఫీసులో రివ్యూ నిర్వహించడం జరిగిందనీ అధికారులు పూర్తిస్థాయిలో వారి యొక్క సమాచారాన్ని తెలియచేసారని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. ఈ రివ్యూలో ఎకనామిక్ అండ్ స్టాటిస్టిక్స్, సెట్ శ్రీ, టూరిజం, స్పోర్ట్స్, ట్రైబల్ వెల్ఫేర్, డిఫరెంట్లీ ఏబుల్ పర్సన్ వెల్ఫేర్, నెహ్రూ యువ కేంద్రం, స్కిల్ డెవలప్మెంట్ 8 శాఖలు చెందిన అధికారులతో చర్చించడం జరిగింది తెలిపారు. ఈ శాఖలలో నియోజకవర్గ అభివృద్ధికి ఏ విధంగా దోహదపడతాయి అధికారులు ఈ అభివృద్ధిలో శాఖల పాత్ర ఏ విధంగా ఉంటుంది స్పష్టంగా తెలియజేశారని పూర్తిస్థాయిలో నియోజకవర్గ అభివృద్ధికి ఖచ్చితంగా ఈ శాఖల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఈ రివ్యూ కార్యక్రమానికి 8 శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్య బలోపేతం



ఆముదాలవలస రూరల్, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనే రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆముదాలవలస మండలం తొగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. నూతనంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలతో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల తరహాలో మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఈ మధ్యాహ్న భోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను కూటమి ప్రభుత్వం సరి చేస్తూ మెరుగుపరిచేందుకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలతో పలాస రూపురేఖలు మారుస్తా.

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**
**రూ. 34 లక్షలతో సిసి కాలువ పనులకు శంకుస్థాపన.**



పలాస,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని,ప్రతీ వార్డులో తాగునీరు,రోడ్లు,మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ రూపురేఖలు మారుస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శాంతి నగర్,తాళభద్ర,రాజాం కాలనీ,పెద్ద బ్రాహ్మణ వీధి,నీలాపురం,నర్సిపురం తదితర ప్రాంతాల్లో గురువారం రూ. 34 లక్షల వ్యయంతో సిసి రోడ్లు,మురికి కాలువలు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 42 లక్షల నిధులను మంజూరు చేసి పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఎంపీ నిధులతో కొన్ని వార్డుల్లో పవర్ బోర్లు నిర్మాణం చేపడుతున్నామన్నారు.ప్రతీ వార్డులో సిసి రోడ్లు,కాలువలు నిర్మాణం చేపడతామన్నారు.ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు,వార్డు ఇన్చార్జులు చెల్లూరు రామకృష్ణ,కొత్త సత్యం,టి తిరుమల రావు, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ త్యాడి,మల్లా శ్రీనివా సరావు,ఎం నరేంద్ర కుమార్,దువ్వాడ శ్రీకాంత్, బి నాగరాజు,సప్ప నవీన్,దడియాల నర్సింహులు,కొండే నర్సింహులు,సార నోములు,కుమ్మరి ఆత్మ రావు,కొరికాన శంకర్, జోగ మల్లి,మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు,మున్సిపల్ డిఇ కనకరాజు,ఎఇ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు.

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**
**రూ.20 లక్షలతో ట్యాంకుల ద్వారా నీరు సరఫరా.**



పలాస,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.కాశీబుగ్గ న్యూ కాలనీలో గురువారం మున్సిపల్ సాధారణ నిధులు రూ. 20 లక్షలు వ్యయంతో సరఫరా చేయనున్న నీటి ట్యాంకులకు ఆమె పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్న కూడా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి ప్రాధాన్యతగా తాగునీటి పైనే దృష్టి పెట్టామన్నారు.ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు నుంచి పలాస కాశీబుగ్గ పట్టణాలకు వేసవిలో తాగునీరు అందిస్తామని చెప్పారు.ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని,మరోవైపు పనులు జరుగుతున్నాయన్నారు.తాగునీరు కోసం మహిళలు ఇబ్బందులు పడనవసరం లేదని, ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు నుంచి నీరు వచ్చే వరకు మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వీధులకు రోజుకు 24 ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెప్పారు.పలాస ప్రాంతానికి 12 ట్యాంకులు,కాశీబుగ్గ ప్రాంతానికి 12 ట్యాంకుల చొప్పున నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసే సమయంలో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేస్తూ సక్రమంగా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు,వార్డు ఇన్చార్జి కొత్త సత్యం,చెల్లూరు రామకృష్ణ,మలిపెద్ది నరేంద్ర కుమార్,దువ్వాడ శ్రీకాంత్,బడ్డ నాగరాజు,సప్ప నవీన్,మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు,మున్సిపల్ డిఇ కనకరాజు,ఎఇ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న చందనోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన అధికారులు.




విశాఖపట్నం తూర్పు, ఏప్రిల్ 3.

ఈ నెల 8వ తేదీ మంగళవారం రోజున జరగనున్న సింహాచలం అప్పన్న వార్షిక తిరు కల్యాణోత్సవం, మరియు ఈ నెల 30వ తేదీ బుధవారం జరగనున్న స్వామి చందనోత్సవానికి విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబును సింహాచలం దేవస్థానం అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు వారు దేవస్థానం పురోహితులతో కలసి ఎంపీవి లోని ఎమ్మెల్యే వెలగపూడి కార్యాలయానికి వెళ్లి ఆయనకు ఆహ్వాన పత్రికను అంద చేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పురోహితులు ఎమ్మెల్యే రామ కృష్ణ బాబును శాలువతో సత్కరించి, అప్పన్న ప్రసాదాన్ని అందించారు.

## పద్మనాభం మండల బిజెపి ఇన్చార్జి "రూపాకుల రవికుమార్" కు సన్మానం



పద్మనాభం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :

భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల శాఖ ఇన్చార్జిగా నియమితులైన రూపాకుల రవికుమార్ ను మండల బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పరశు రామరాజు ఆదేశాల మేరకు మండల ఇన్చార్జిగా నియామకమైన రవికుమార్ గురువారం పద్మనాభం విచ్చేసిన సందర్భంగా మండల ముఖ్య కార్యకర్తల సమా వేశాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మండల అధ్యక్షులు రెడ్డి పల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ శ్రీ ఉప్పాడ అప్పా రావు, మండల బిజెపి ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిలు సిరిపురపు వెంకటరావు, కలగర్ల పేర్రాజు, కార్యదర్శి మరగడ గౌరిరెడ్డి, తదితరులు మండల ఇన్చార్జి రవికుమార్ కి పుష్ప గుచ్చం అందజేసి, దుస్సాలవతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ పద్మనాభ మండలం లో బిజెపి ఎదుగుదలకు పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో బాబు జగజీవన్ రావు జయంతి, బిజెపి 46 ఆవిర్భావ దినోత్సవం, అంబేద్కర్ జయంతి, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతవరం పంచాయతీ బిజెపి క్రియాశీల సభ్యులు చప్ప కృష్ణ, రేవిడి పంచాయతీ బిజెపి కార్యకర్త రెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని మరణంతో తల్లడిల్లిన తల్లి ఆత్మహత్య.



నర్సీపట్నం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్: లక్ష్మివారం ఉదయం 11:45 గం.లకు నర్సిపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాది అయిన కోన దుర్గారావు, తండ్రి లేటు సత్తిబాబు రిపోర్ట్ మిస్సింగ్ రిపోర్టు ఆధారంగా సుమారు 15 రోజుల క్రితం తన తమ్ముడు ఆకస్మికంగా చనిపోయిన కారణంగా అప్పటి నుండి తన తల్లి అయిన కోనతీవ్ర మనస్థాపంతో ధిగులతో ఉండి, బుధవారం వెళ్ళి, అప్పటినుండి తిరిగి ఇంటికి రానట్లు, ఆమెను వెతికే క్రమంలో ఈ రోజు ఉదయం సుమారు 10:00 గం.లకు ఆమె యొక్క శవమును ఉత్తరవాహినిలో గుర్తించినట్లు బంధువులు . పోలీసులు తెలిపారు ఆకస్మిక మరణం తట్టుకోలేక, తనకు తానుగా ఉత్తరవాహిని నదిలో దూకి ఆత్మహత్య చేస్తుందని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.. దీని పై కేసును నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మెప్మా పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.

నర్సీపట్నం, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :

నర్సీపట్నం మున్సిపాలిటీ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెప్మా పట్టణ మహిళా సమాఖ్య వారు ఎస్ హెచ్ జి సభ్యులతో కలిసి గురువారం పెద్ద బొడ్డేపల్లి లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్లు రాజుల నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, మెప్మా వారి సౌజన్యంతో పాదచారులకు చల్లటి మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా రాజుల నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇచ్చిన ఆదేశాల మేరకు ఏప్రిల్ మొదటి వారంలోనే మున్సిపల్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ రెడ్డి అప్పల నాయుడు , కౌన్సిలర్ డబ్బిరు శ్రీకాంత్ బాబులునాయుడు, సత్తిబాబు , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అప్పన్న కళ్యాణం, చందనోత్సవాలకు ఆహ్వాన పత్రిక



విశాఖపట్నం, ఏప్రిల్ 2: సింహాచలం శ్రీ వరహా నృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం, చందనోత్సవం ఆహ్వాన పత్రికలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సుబ్బారావు గురువారం ఎం.వి.పి. కాలనీ లోని నివాసంలో అందజేశారు. ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. గత ఏడాది లోటుపాట్లు పునరావృతం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ప్రసాద్ స్కీం కింద జరుగుతున్న నిర్మాణాల పురోగతిని, స్వామివారి కళ్యాణం, చందనోత్సవాల ఏర్పాట్లను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్బారావు ఎమ్మెల్యేకు వివరించారు. దేవస్థానం పండితులు శాస్త్రోక్తంగా మంత్రార్చన చేసి ఆశీర్వదించారు. స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆలయ ఏఈఓ ఎన్. ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ప్రతిరోజు డ్రోన్ కెమెరాలతో నిఘ.

నర్సీపట్నం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం టౌన్ పోలీసులు నర్సీపట్నంలో కొన్ని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ప్రాంతాలు గుర్తించామని వాటిలో కొన్ని శివపురం గుర్రాల రోడ్డు. ఇందిరా మార్కెట్ బలిఘట్టం శివాలయం ఏరియా డిగ్రీ కాలేజ్ పెద్ద బొడ్డేపల్లి చెరువు ప్రాంతాలలో హాట్స్పాట్ గుర్తించి ఆయా ప్రదేశాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రజల రక్షణ కొరకు నర్సీపట్నం నందు ప్రతిరోజు డ్రోన్ ద్వారా నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన వారిపై కేసులు నమోదు జరుగుతుందని. డ్రోన్ ద్వారా కొన్ని ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించే వారిని కూడా పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. డ్రోన్ పర్యవేక్షణలో ట్రైనీ డీఎస్పీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# కొయ్యూరు లో పూరిల్లు దగ్ధం

## నడిరోడ్డున పడ్డ కుటుంబం...... నిలువ నీడ లేక దీనస్థితిలో ఆంజనేయులు.......

కొయ్యూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు లో పూరిల్లు దగ్ధం అయింది. వివరాలలోకి వెళితే గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకొని ఆంజనేయులు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన లో రేషన్ కార్డు, ఆధార్ కార్డులు 10 బస్తాలు ధాన్యం,జీడి మామిడి పిక్కలు రెండు బస్తాలు, రెండు తులాల బంగారం,50 వేల రూపాయిలు, ఇలా మొత్తం సుమారు రెండు లక్షల రూపాయిల ఆస్తి నష్టం జరిగింది.వీ ఆర్ వో,సర్పంచ్ బాలరాజు బాధితులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు.



# శ్రీ కరకచెట్టు పోలమాంబ ఉత్సవాలు రాజీలేకుండా నిర్వహించాలి

## -ఆదర్శనగర్ ఆలయ కమిటీకి డా.కంచర్ల ఆర్థిక భరోసా



అక్కయ్యపాలెం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్

శ్రీశ్రీశ్రీ కరకచెట్టు పోలమాంబ ఉత్సవాలు రాజీలేకుండా నిర్వహించాలని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు విశాఖలోని పెదవాల్తేరు ఆదర్శ్ నగర్ యూత్ కి ఆర్థిక భరోసా ఇచ్చారు. ఈమేరకు అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికను నిర్వాహకులు డా.కంచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మలగన్న అమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, శ్రీశ్రీశ్రీ కరకచెట్లు పోలమాంబ అమ్మవారి ఉత్సవాలు ఏటా మాదిరిగానే పెద్ద ఎత్తు నిర్వహించాలని, దానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. అమ్మ దయ ఉంటే విశాఖ ప్రజలు శుభిక్షంగా ఉంటరాన్నారు. అమ్మవారు శాంతించేలా, మనందరినీ కరుణించేలా, సమాజాన్ని మేలు కొలుకొలిపే జర్నలిస్టులకు ఆరోగ్యాన్ని ప్రసాదించేలా అమ్మవారికి పెద్ద ఎత్తున పూజాది కార్యక్రమాలు ఉత్సవాలు జరిగిన అన్నిరోజులు జరగాలన్నారు. దానికోసం అమ్మవారికి ఎప్పటి మాదిరిగానే ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు నుంచి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అమ్మవారి ఉత్సవాలకు తాను తప్పకుండా హాజరవుతానని చెప్పారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, ఈనెల 14న తొలేళ్లు, 15న అమ్మవారి ఊరేగింపు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అమ్మవారికి ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని, అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో డా.కంచర్ల కుటుంబ సభ్యులంతా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. దానికి అంగీకరించి కంచర్ల తప్పకుండా అమ్మవారి పండుగ పూజలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరవుతానని చెప్పారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు డా.కంచర్లను ఘనంగా సత్కరించి, సన్మానించి, అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, ప్రతినిధులు నాగు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం.

పాయకరావుపేట ఏప్రిల్ 3 మేజర్ న్యూస్.

పాయకరావుపేట మరియు నామవరం గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త పై పంచాయతీ అధికారులు అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శానిటేషన్ పనులు,మంచి నీటి కొరత నివారణ చర్యలు,డ్రైనేజీ క్లీనింగ్,సిసి చార్జీలు,సర్వేలు తదితర అంశాల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.జయప్రకాశరావు,మండల విస్తరణ అధికారి సి.హెచ్ చంద్రశేఖర్ రావు,పంచాయతీ కార్యదర్శులు,కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అధిక లోడు, భారీ వాహనాలకు 96,000/ జరిమానా




మునగపాక ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ అధికలోడు, భారీ వాహనాలు, AP16T01668,AP39VY9932,AP39UM4767 గల మూడు లారీలకు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న లారీలను గురు వారం రాత్రి పట్టుకొని 96,000/ జరిమానా విధించినట్లు ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు,భారీ వాహనాలను, అధికలోడు తో ప్రయాణిస్తున్న లారీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ అధిక లోడులారీల, భారీ వాహనాలు కోసమే అనకాపల్లి బైపాస్ వద్ద ప్రత్యేకమైన పోలీసుల గస్తీ ఏర్పాటు చేశామని ఎస్సై పి ప్రసాద్ రావు తెలిపారు,

### చోద్యం గ్రామ బొందల రాజు

# ఇంట్లో దొంగతనం జరిగింది



గొలుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్గొలుగొండ మండలంలోచోద్యం గ్రామానికి చెందిన బొందల రాజు అను అతను తేదీ 02/04/2025 న రాత్రి సుమారు 10.30 గం.లకు ఇంటికి తాళం వేసి లింగంపేటలో నూకాలమ్మ జాతర కుపండుగకు కుటుంబ సమేతంగా జాతరకు వెళ్లారుఅదేరోజు రాత్రి 12.30 గం.లకు తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న సుమారు 6.5 తులాల బంగారు ఆభరణాలు, గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఏ ఎల్ పురం పోలీస్ స్టేషన్ రిపోర్ట్ఇవ్వగా ఎస్సై వై తార్కేశ్వరరావు దానిపై కేసు నమోదు చేసిదర్యాప్తు లో బాగంగా నర్సీపట్నం శ్రీనివాసరావు నర్సీపట్నం రూరల్ %జఱ% రేవతమ్మ కృష్ణా దేవి పేట మరియు జిల్లా క్లూస్ టీంసదరు నేర స్థలాన్ని పరిశీలించారు పలు ఆధారాలు సేకరించారు రాత్రి సమయాల్లో ప్రజలు అప్రమతంగా ఉండాలనిఎస్సై వై తార్కేశ్వరరావు పత్రికా సమావేశంలో తెలిపారు



## రోడ్డు విస్తరణకు సహకరించండి- ఆర్డిఓ ఆయషా

మునగపాక ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ అనకాపల్లి బైపాస్ అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో స్థలం భవనాలు కోల్పోతున్న బాధితులతో నాగులపల్లి సచివాలయం నందు మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి అనకాపల్లి ఆర్డీవో ఆయేషా పాల్గొని మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు రైతులు ప్రజలు సహకరించాలని, వి ఎం ఆర్ డి ఏ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ జామి చిన్నమ్మలు, ఎంపిటిసి మల్ల కాశి సురేష్, గ్రామ పెద్దలు దొడ్డి శ్రీనివాసరావు, ఎల్లపు వెంకట భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

## గంగాదేవి పేటలో సిసి రోడ్డుకు శంకుస్థాపన



మునగపాక ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ మండలంలో మూలపేట గ్రామపంచాయతీ శివారు గంగాదేవి పేట గ్రామంలో పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులలో సుమారు 1.50.000 రూపాయలు తో కాండ్రేగుల అన్నపూర్ణ ఇంటి దగ్గర నుంచి మొల్లేటి జగన్నాథరావు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు తో పాటు ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, జేఈ ఎం ఎన్ గులాబ్, ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము. మొల్లేటి రామచంద్రరావు,వార్డు మెంబర్లు వాకపల్లి నూకాలమ్మ. ఆడారి సత్యనారాయణ. మొల్లేటి గోవిందరావు. కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు. గంగాదేవి పేట విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులు సమ్మెంగ భాస్కరరావు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దళారుల చేతిలో దగాపడ్డ జీడిమామిడి

# రైతాంగాన్ని ఐటిడిప కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలి



కొయ్యూరు ఏప్రిల్ 3మేజర్ న్యూస్: మండలం లో ఐటీడీఏ ద్వారా జీడి మామిడి పిక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతీ సంవత్సరం దళారీల చేతులలో మోసపోతున్న జీడి మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని రైతులు ఎన్ని సార్లు గొంతు ఎత్తిన్న అదికారులు ,ప్రజా ప్రతినిదులు పట్టించుకునే పరిస్థితిలో లేరని జేఏసీ జిల్లా సభ్యుడు అశోక్ లాల్ ఆరోపించారు.ఇదే అదునుగా మండల అదికారులు, వ్యాపారులు సిండికేట్ అయి రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆయన అన్నారు.మొదట్లో 80 కేజీల జీడి పిక్కలు 13 వేల రూపాయలు మద్దతు ధర ఉండగా గత వారం దళారులందరూ రహస్య ప్రదేశంలో సమావేశమై 13 వేల రూపాయలు ఉన్న మద్దతు ధరను తగ్గించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇంకా రేటు తగ్గిపోతుంది అంటూ రైతులను భయభ్రాంతులను గురి చేస్తూ తక్కువ రేటు కొనుగోలు చేస్తున్నారని, కేజీ 150 రూపాయలు ఉండగా తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారన్నారు. పంట దిగుబడి లేక గిట్టుబాటు మద్దతు ధర దళారులు రానివ్వక జీడిమామిడి రైతాంగం అప్పులు తీరని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, పెట్టుబడి వడ్డీలు కట్టలేని పరిస్థితిలో జీడిపిక్కల రైతాంగం రంపచోడవరం నియోజక వర్గంలో ఐటీడీఏ ద్వారా జీడి మామిడి పిక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి జీడి మామిడి పిక్కలు కేజీ 150 రూపాయిల కు కొనుగోలు చేస్తూ రైతుకు గిట్టుబాటు ధరలు అందిస్తున్న పాడేరు ఐటీడీఏ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని తక్షణమే మండల కేంద్రంలో జీడి మామిడి పిక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని ఆదివాసి జే ఏ సి జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అశోక్ లాల్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

## గంగాదేవి పేటలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

మునగపాక ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ మండలంలో మూలపేట గ్రామపంచాయతీ శివారు గంగాదేవి పేట గ్రామంలో పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులలో సుమారు 1.50.000 రూపాయలు తో కాండ్రేగుల అన్నపూర్ణ ఇంటి దగ్గర నుంచి మొల్లేటి జగన్నాథరావు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు తో పాటు ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, జేఈ ఎం ఎన్ గులాబ్, ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము. మొల్లేటి రామచంద్రరావు,వార్డు మెంబర్లు వాకపల్లి నూకాలమ్మ. ఆడారి సత్యనారాయణ. మొల్లేటి గోవిందరావు. కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు. గంగాదేవి పేట విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులు సమ్మెంగ భాస్కరరావు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## భవిత కేంద్రానికి 82 వేల విలువగల బోధన సామాగ్రి వితరణ



కశింకోట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్

కార్పొరేటివ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకంలో భాగంగా పరవాడ ఎన్ టి పి సి వారు 82 వేల విలువగల బోధన సామాగ్రి కశింకోట భవిత కేంద్రానికి వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కసింకోట ఎంఈఓ 1 కే సురేష్ కుమార్ చేతుల మీదుగా దివ్యాంగ విద్యార్థులకు బోధన సామాగ్రి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన సామాగ్రి భవిత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ బోధన ఉపకరణాల వలన అభ్యసన సులువుగా అర్థమయ్యేందుకు, వారి మనోవికాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నెంబర్ 2 పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామనాయుడు, భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు బి.వి రమణమ్మ. ఎస్ దీప, విద్యార్థులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం



ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:

ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్స్ ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఎగుమతుల కోసం ప్రత్యేకంగా సొంత పోర్టు ఏర్పాటుకు నేడు క్యాబినెట్ ఆమోదంకూటమి ప్రభుత్వం కు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం డిఎల్ పురం వద్ద 2.9 కి.మీ.ల వాటర్ ఫ్రంట్ తో ఒక క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకై ఆమోదం తెలుపునందుకుగాను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ గారు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ దాదాపు ఒక లక్షా 35 వేల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మొదటి దశలో ఏర్పాటయ్యే ఈ ఉక్కు పరిశ్రమకు అనుసంధానంగా 20.5 మిలియన్ మెట్రిక్ టన్స్ పెర్ యానమ్ సామర్థ్యం గల క్యాప్టివ్ పోర్టు ను రూ.5,816 కోట్లు వ్యయంతో జనవరి 2029 కల్లా ఏర్పాటు చేయడం ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు అదే విధంగా ఏడాదికి 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల రెండో దశ స్టీల్ ప్లాంట్ అనుసంధానంగా రెండో దశ క్యాప్టివ్ పోర్టు ను రూ.5,380 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయబడుతుంది అని దీని ద్వారా ఐదు వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించబడతాయి అని మన అనకాపల్లి జిల్లా యువతకు పుష్కలంగా ఉపాధి కల్పించడం కొరకు కూటమి ప్రభుత్వం నిజంగా కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# 71 వ వార్డులో ఆక్రమణకు గురైన రోడ్డు

### -జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు ఇచ్చిన స్పందన లేదు



గాజువాక, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 71 వ వార్డు కుంచుమాంబ కాలనీలో రోడ్డు ఆక్రమణకు గురై పలుమార్లు జీవీఎంసీ జోనల్ కమిషనర్ కు, పట్టణ ప్రణాళిక అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాప్రభో మా గోడు వినండి అని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ అధికారుల్లో ఎటువంటి స్పందన లేదని ప్రజలు మండిపడుతున్నారు .కుంచుమాంబ కాలనీ రోడ్డు 30 అడుగులు ఉండేదని మాస్టర్ ప్లాన్ లో ఉన్న ఆ రోడ్డులను ఆక్రమదారులు పుణ్యమా అని కుచించకపోయిందని స్థానికులు వాపోతున్నారు. కనీసం పాత రోడ్డును సర్వే చేసి వేయాలని గాజువాక జోనల్ కమిషనర్ కి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం సరి కదా రోడ్డు ఆక్రమణదారులకే సహాయం చేస్తున్నారనిస్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్, గాజువాక జోనల్ కమిషనర్, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు తక్షణమే స్పందించి మా రోడ్డు మాకు ఇప్పించి న్యాయం చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## పోలవరంగ్రామం నకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు10 లక్షలు నిధులు



గొలుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గల చీడి గుమ్మల గ్రామ పంచాయతీలో గల పోలవరం గ్రామ స్మశానం నాకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయిన చింతకాయల అయ్యన్నపాత్రుడు 10 లక్షల నిధులు తో పోలవరం స్మశానం వాటిక పనులను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కామారెడ్డి గోవింద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చీడిగుమ్మల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తప్పుల్ని సరిదిద్దుకోకపోతే చర్యలు తప్పవు!

### ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు హెచ్చరిక




అరకులోయ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:

భవిష్యత్తులో తప్పుల్ని సరిదిద్దుకోకపోతే చర్యలు తప్పవని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి. కాంతారావు హెచ్చరించారు. అరకులోయ మండలంలో ఆయన వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చొంపి గ్రామంలో తనను కలిసిన విలేకరులతో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల విక్రయశాలలు,అంగన్వాడీ కేంద్రాలు,మధ్యాహ్న భోజన పథకం,హొటళ్లు, రెస్టారెంట్లు,స్వీట్ స్టాల్స్ నిర్వాహకులు తమ తప్పుల్ని సరిదిద్దుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో ఎటువంటి తప్పిదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ఇప్పటివరకు జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. తప్పుల్ని సరిదిద్దుకోకపోతే ఇకపై ఉపేక్షించేది లేదని,తప్పులు చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.డి ఆర్ డిపోలు,అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకం సెంటర్లు,రెస్టారెంట్లు,స్వీట్ స్టాల్స్, హొటళ్లలో నిర్వాహకులు తప్పులు చేయకుండా ఉండేందుకు తరచూ తనిఖీలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు నెలలకు ఒకసారి పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అన్ని సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. శ్రీకాకుళం,పార్వతీపురంలో పర్యటించి విస్తృతంగా తనిఖీలు చేపట్టామని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కొంతమందిపై కేసులు నమోదు చేసినట్టు ఆయన చెప్పారు.జాతీయ ఆహార భద్రత చట్టంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి నాణ్యత ప్రమాణాలు దెబ్బతినకుండా ఉండేలా తనిఖీలు నిర్వహిస్తున్నామని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేర్చేందుకు అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల సహాయకులు,మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల వేతనాలు పెంచే విషయమై ఏపీఫుడ్ కమిషనర్ తో సంప్రదింపులు జరిపి, సుదీర్ఘంగా చర్చించి తగు చర్యలు తీసుకుంటామని ఆహార కమిషన్ సభ్యుడు బి. కాంతారావు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అంతకుముందు ఆహార కమిషన్ సభ్యుడు పద్మాపురం,ఎండపల్లి వలస, చొంపి అంగన్వాడీ కేంద్రాలు,చొంపి డి ఆర్ డిపో, అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,చొంపి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ఈ పర్యట నలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆహార భద్రత అధికారి బి.వేణుగోపాల్ రావు,స్థానిక తహసిల్దార్ ప్రసాద్,మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి మల్లికార్జున రావు,మండల విద్యాశాఖ అధికారిణి పి.భారతిరత్నం,స్థానిక సమగ్ర శిశు సేవా అభివృద్ధి పథకం ప్రాజెక్టు అధికారిణి శారద, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణశ్రీ,లక్ష్మి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రతి కుటుంబానికి రక్షితమంచినీరు అందించాలి

## సచివాలయ సిబ్బంది హాజరు నమోదు తప్పనిసరి
## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:

ఉపాధి హామీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు వేసవిలో ఉపాధి, మంచినీరు, విద్యుత్ అంశాలలో ప్రజలకు యిబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయం సమావేశమందిరంనుండి జిల్లా అధికారులు మండల అభివృద్ధి అధికారులతో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపడుతున్న సర్వేలు, ఎస్. డబ్ల్యు.పి.సి. షెడ్లు, హౌసింగు, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధిహామీ, చలివేంద్రాలు ఏర్పాటు అంశాలపై జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సచివాలయాల సిబ్బంది నూరుశాతం హాజరు నమోదుకావాలని, హాజరు వివరాలను పంపించాలని మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించే సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న సర్వేలన్నింటిని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. పుట్టిన ప్రతి చిన్నారికి ఆధార్ కార్డు అందజేయాలని, పి.ఎ.సి.ఎస్. ఇ కెవైసీ పూర్తిచేయాలని తెలిపారు. గ్రామ సెక్రటరీ వారిగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన వివరాలను తెలియజేయాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా పూర్తిచేసిన రహదారులను ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు. ఉపాధికూలీలకు మంచినీరు అందుబాటుల ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఎస్.డబ్ల్యు.పి.సి. షెడ్లు నూరు శాతం వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. పారిశుద్యంపై ఇ.ఆర్ డి లు బాధ్యత తీసుకోవాలని, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా చేపడుతున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, ప్రతిరోజు పారిశుధ్యపనులను పర్యవేక్షణచేయాలని తెలిపారు. అవసరమైన క్లాప్ మిత్ర సిబ్బందిని నియమించుకోవాలని, శనివారం నాటికి పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఒ. పి.నారాయణమూర్తి, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై.శ్రీనివాసరావు, గ్రామీణ నీటిసరఫరా జిల్లా ఇంజనీరింగు అధికారి ఎ.ఎస్.ఎ. రామస్వామి, జిల్లా పంచాయతీ అధికారి పి.శిరీషారాణి, డిపిఆర్సి జిల్లా కోర్డినేటరు ఇ.నాగలక్ష్మి, మండల అభివృద్ధి అధికారులు, ఇ ఒ ఆర్ డి లు, మండల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# బూడిద లారీలను అడ్డుకున్న గ్రామస్తులు




పరవాడ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:

మండలంలో గల పెదముషిడివాడ నుండి , గండివానిపాలెం మీదుగా జాతీయ రహదారి వరకు పరిమితికి మించి రోడ్డు పై వెళుతున్న బూడిద లారీలను గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు.ఈ మార్గం గుండా సింహాద్రి ఎన్టిపిసి ప్లాంట్ నుంచి బూడిద ని పరిమితికి మించి వందలాది లారీలు యాష్ ను లోడ్ చేసుకొని తిరుగుతున్నాయని, హెవీ వెహికల్స్ అధిక లోడు వేయడమే కాకుండా పరదాలు పూర్తిగా కప్ప కుండా వేగంగా వెళ్ళటం వల్ల బూడిద రోడ్ల వెంబడి వెదజల్లుతూ తిరుగుతున్న లారీల వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు.ఈ బూడిద వల్ల గొంతు,కళ్ళు, మంటలు రావడంతో హాస్పిటల్ గురవుతున్నారని అన్నారు.రోడ్డు ప్రక్కన బ్రతుకుతెరువు కోసం పెట్టుకున్న టీ, టిఫిన్, భోజన హోటల్స్,కి ఈ యాష్ పౌడర్ వల్ల కస్టమర్లు రాకపోవడంతో చిరు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.అడ్డు అదుపు లేకుండా ఇష్టనుసారంగా మరీ ఇంత దారుణంగా ఓవర్ లోడ్లు చేసుకొని రోడ్లంతా పాడు చేస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ బూడిద లారీలను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తుల డిమాండ్ చేశారు.లేని పక్షంలో గ్రామస్తులంతా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## రీ సర్వే గ్రామ సభ - అవగాహన ర్యాలీ




నందిగాం ఏప్రిల్ 03: మేజర్ న్యూస్.

ఈ రోజు నందిగా%శీ% మండలం, శివరాంపురం పంచాయతీ, ముజ్జువాడ గ్రామంలో రీ సర్వే గ్రామ సభ అవగహన ర్యాలీ జరిగింది. అనంతరం గ్రామ సభ లో రిసర్వే తాలూకా ప్రాముఖ్యత ను గ్రామస్తులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ గారు, డిప్యూటీ తహసీల్దార్ గారు ,మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి,గ్రామ సర్వేయర్ ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు తాడేలా చిరంజీవి, సర్పంచ్ సబ్బి జానికిరామ్,కూటమి నాయకులు ప్రదీప్, గ్రామ పెద్దలు పాల్గున్నారు.....

## శ్రీరామనవమి ఉత్సవాల ప్రత్యేక పూజలో వైస్ ఎంపీపీ దంపతులు..

నరసన్నపేట ఏప్రిల్ 3 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని జట్టు కలసి యూనియన్ భవనం వద్ద కొత్త బస్టాండ్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నరసన్నపేట మండల పరిషత్ ఉపాధ్యక్షులు పాగోటి రాజారావు దంపతులు, గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు వివిధ రకాల పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జట్టు కలసి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.





## ఐ హెచ్ ఫరూకి ని మర్యాద పూర్వకంగా కల్సిన దేవరకొండ మార్కండేయులు.

అక్కయ్యపాలెం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ మాజీ సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగం అధ్యక్షులు గా దేవరకొండ మార్కండేయులు (మొహమ్మద్ ఇబ్రహీం)నియమితులైన సందర్భంగా వై ఎస్ ఆర్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఐ హెచ్ ఫరూకి ని మర్యాదపూర్వకంగా గురువారం సాయంత్రం అక్కయ్యపాలెం లో గల తన కార్యాలయం లో కల్సి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఐ హెచ్ ఫరూకి దేవరకొండ మార్కండేయులు ను అభినందించి,శాలువా వేసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు దేవరకొండ మార్కండేయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే వి బాబా, మగ్బూల్, నిజాం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె కు గాయాలు:
## ఆటోడ్రైవర్ పరారీ



బొబ్బిలి మీ, ఏప్రిల్ 03: మేజర్ న్యూస్:

బొబ్బిలి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. ఐటిఐ కాలనీలో నివాసముంటున్న కె.బాలాజీ, ఆయన కుమార్తె మౌనిక కలిసి ద్విచక్ర వాహనంపై బొబ్బిలి వెళ్తుండగా బొబ్బిలి నుంచి ఐటిఐ కాలనీ వైపు వెళు_న్న ఆటో ఢీకొనడంతో ఇద్దరు కాలు విరిగిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆటో డ్రైవర్ ఆటోతో పరార్ అయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 4వ తేదీన కార్పొరేషన్ లోనులకు దరఖాస్తుల పరిశీలన మరియు ఇంటర్వ్యూ

పద్మనాభం,ఏప్రిల్ 3,మేజర్ న్యూస్:

పద్మనాభం మండలం ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపిన వివరాలు మేరకు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి బి.సి, కాపు,బ్రాహ్మిణ్, క్షత్రియ, రెడ్డి, వైశ్య, ఈ.బి.సి కార్పొరేషన్ ల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల క్రింద వివిధ రకములు యూనిట్లను బ్యాంకు ఋణములు మరియు సబ్సిడీ ద్వారా మంజూరు చేయు నిమిత్తం పద్మనాభం మండల పరిధిలో గల 22 గ్రామ పంచాయతీల నుండి 366 మంది లబ్ధిదారులు పెట్టుకున్న ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయు నిమిత్తం ఇంటర్వ్యూ లు తే 04.04.2025 శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి పద్మనాభం మండల పరిషత్ కార్యాలయం నందు సంబంధిత బ్యాంకు మేనేజర్స్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బి.సి. కార్పొరేషన్ అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూ లు జరుపబడును. కావున స్వయం ఉపాధి క్రింద ఋణముల కొరకు ధరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారులు 3 సెట్స్ ధరఖాస్తులు అనగా (ఆన్ లైన్ లో పెట్టుకున్న ధరఖాస్తు) మరియు ఆధార్ కార్డు జెరెక్స్, రేషన్ కార్డు జెరెక్స్, కుల ధృవ పత్రం జెరెక్స్, ఆదాయ ధృవ పత్రం జెరెక్స్, వాహనాలు గురించి పెట్టుకున్న వారు డ్రైవింగ్ లైసెన్స్ జెరెక్స్ 3 సెట్స్ మరియు ఒరిజినల్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు,కుల ధృవ పత్రం, ఆదాయ ధృవ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని పద్మనాభం మండల పరిషత్ కార్యాలయమునకు తే 04.04.2025 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు ఇంటర్వ్యూ లకు హాజరు కావలసినదిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

## విద్యార్థిని అదృశ్యం పై కేసు నమోదు.



రావికమతం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : మండలం లో జెడ్.కొత్తపట్నంగ్రామానికి చెందిన విద్యార్థిని బొబ్బిలి సాయి సంజన (16) అదృశ్యం పై కేసు నమోదు చేసేమని కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్ తెలిపారు. జెడ్. కొత్తపట్నం గ్రామానికి చెందిన బొబ్బిలి రాజు కుమార్తె సాయి సంజన స్థానిక జడ్పీ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతోంది. కొత్తకోట స్కూలు పరీక్షా కేంద్రంలో ఈనెల ఒకటో తేదీ(మంగళవారం) పదో తరగతి చివరి పరీక్ష రాసి ఇంటికి వచ్చింది. అదే రోజు రాత్రి బాలికఇంటి నుంచి వెళ్ళిపోయింది బందువులు ఇళ్లకు వెల్లి వెతికినా ఆచూకి లేకపోవడం తో స్నేహితులను ఆరాతీశారు.ఆచూకీ లేకపోవడంతో బుధవారం రాత్రి బాలిక తల్లి కుమారి కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేసింది

## కశింకోట ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ శిక్షణ తరగతులు ప్రారంభం




కశింకోట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్

కశింకోట ఆర్.ఇ.సి.ఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి ఉమా శంకర్ గురువారం తెలిపారు. సంస్థ పరిధిలోని వినియోదారుల పిల్లలకు, పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేస్తామని మాశంకర్ చెప్పారు. ఇంకా దరఖాస్తు చేసుకోకపోతే కళాశాలలో ఉచితంగా దరఖాస్తులు అందజేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి 1:00 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కర్రి శివ, సెక్షన్ విభాగాధిపతి ఎస్ గణేష్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఈ.రమణ కుమార్ సీనియర్ లెక్చరర్లు వై వీరేంద్ర, ఎం జగదీష్ పాల్గొన్నారు.

## కొండ గొర్రె పిల్ల పై కుక్కలు దాడి.

పలాస, ఏప్రిల్ 03,మేజర్ న్యూస్.

కొండ గొర్రె పిల్ల పై కుక్కలు దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది.అడవిలో తప్పిపోయి జనావాసాల్లోకి వచ్చిన ఓ కొండ గొర్రె పిల్ల ను కుక్కలు గాయపరచడంతో అటవీశాఖ సిబ్బంది దాన్ని రక్షించి పశువైద్యశాలలో సపర్యలు చేసారు.ఎండలు కారణంగా నీటికోసం కాశీబుగ్గ సమీప పంట పొలాల్లోకి ఓ కొండ గొర్రె పిల్ల వచ్చింది. దాన్ని చూసిన కుక్కలు వెంబడించి కరవడంతో నేరుగా కాశీబుగ్గ డీఎస్పీ కార్యాలయం ఆవరణలోకి దూకి ప్రాణరక్షణ కోసం విలవిలాడింది. విషయం తెలుసుకున్న ఈస్ట్రోజెన్ హీట్ వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు ఓంకార్ త్యాడి కాశీబుగ్గ అటవీశాఖ సిబ్బంది కృష్ణారావు, రాజు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేర కొని కొండగొర్రెను అతికష్టంపై పట్టుకున్నారు.తోక,తొడలు, వెనుక భాగంలో కుక్కలు తీవ్రంగా కరిచి గాయాలు చేసినట్లు గుర్తించారు. పశు వైద్యాధికారులు గాయాలైన చోట కుట్లు వేసి మందులు వేసారు.వారం రోజుల పాటు ఆసుపత్రి ఆవరణలోనే ప్రత్యేక పర్యవేక్షణలో గొర్రెను సంరక్షించడం జరుగుతుందన్నారు. అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ గాయాలు పూర్తిగా నయమయిన తరువాత అడవిలో తిరిగి విడిచిపెట్టడం జరుగుతుందని చెప్పారు.ఇదిలా ఉండగా కొండగొర్రె ఈ ప్రాంతానికి రావడం ఇదే మొదటిసారి.జింకలు,కనుజులు,పాములు, ఎలుగ బంట్లు వేసవిలో రావడం సహజం. అయితే అరుదుగా కనిపించే కొండగొర్రెలు రావడంతో ఆటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.ఈ ప్రాంతంలో ఇటువంటి జంతువులుకూడా జీవిస్తున్నాయని గుర్తించామని తెలిపారు. అడవిజంతువులు రక్షించడానికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

**- వచ్చిన అర్జీలలో మిగిలిన వాటి బాధ్యత తమదని హామీ- సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే**



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మండలం నుండి ప్రజానీకం, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో వెను వెంటనే చర్చించి పరిష్కారం చూపించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. మండలంలో గల ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు ఇచ్చేందుకు తరలివచ్చారు. ఇందులో ప్రముఖంగా రెవిన్యూ, వాటర్, ఎన్. ఆర్. జి.ఎస్ , కరెంట్ సమస్యలపై పెద్ద స్థాయిలో అర్జీలు రాగా అందులో చాలా వరకు ఎమ్మెల్యే అక్కడే ఉన్న అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపారు.. ఎప్పటి నుండే సమస్యల జాడ్యంతో మూలుగుతున్న మండల ప్రజలకు చర్యలతో ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే తన ధ్యేయమని అన్నారు. అర్జీలలో మిగిలిన వాటి బాధ్యత తమదని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.నాగేశ్వర దేవి, ఎండిఓ విజయలక్ష్మి, మండల టీడీపీ నాయకులు గేదెల సత్యనారాయణ, వియ్యపు అప్పారావు, ఎంవివి సత్యనారాయణ, దొండా నరేష్, మాజీ సర్పంచ్ తామరన దాసు, ఎంపీటీసీల ఫారం అధ్యక్షులు దేవర అప్పారావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగ చేసినందుకు ధన్యవాదాలు.



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: స్థానిక శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి జాతర రాష్ట్ర పండుగలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర కుటుంబసభ్యలతో కలిసి గురువారం అమ్మవారిని దర్శించుకొని ప్రతేక్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాటలాడతూ ఇప్పటిదాకా ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా ఉన్న మన నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర స్థాయిలో అందరూ చేసుకునే పండుగగా మన ప్రజాప్రతినిధులు కృషితో రాష్ట్ర పండుగగా ఆదేశాలు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, కూటమి పార్టీ నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు. ఆనతరం ఆలయ ఈవో వేంపాలి రాంబాబు, చైర్మన్ పీలా నాగశ్రీను అమ్మవారు చిత్రపటాన్ని అందజేసి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకరావు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.



పలాస,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్.

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బిసి కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పలాస ఎంపీడీవో కె.వసంత కుమార్ కోరారు.ప్రభుత్వం బిసిల అభ్యున్నతికి కృషి చేస్తుందని అందులో బాగంగా అర్హులైన లబ్ధిదారులకు బిసి కార్పోరేషన్ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపిడిఓ వసంతకుమార్ అన్నారు.పలాస మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బిసి కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు మంజూరు అయిన లబ్దిదారులు వారు ఎంపిక చేసిన యూనిట్లును అభివృద్ధి చేసి మరింత ఆర్ధికంగా లబ్దిపొందాలన్నారు.ప్రభుత్వం 50 శాతం రాయితీపై రుణాలు మంజూరు చేస్తుందన్నారు.అనంతరం 427 ధరఖాస్తులకు గాను సుమారు 230 మంది లబ్దిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ముందుగా లబ్దిదారులు ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు.అర్హులైన వారికి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ విస్తరణ అధికారి మెట్ట వైకుంతరావు,ఎఓ అనూరాధ,సీనియర్ అసిస్టెంట్ మన్మధరావు,జి.లక్ష్మణరావు తోపాటు వివిధ బ్యాంకులకు చెందిన మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విశాఖపట్నం డిపో ను తనిఖీ



విశాఖపట్నం :ఈరోజు శ్రీ బి.అప్పల నాయుడు , ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విశాఖపట్నం డిపో ను తనిఖీ చేసి ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సూపర్వైజరులు మరియు సిబ్బంది ను సమావేశపరిచి, విశాఖ పట్నం డిపోలో పరిశుభ్రత మరింత మెరుగుప డాలని పాసింజర్లను ప్రయాణికులను ఆకట్టుకునే విధంగా సమయపాలన పాటిస్తూ, మార్గమధ్యలో ప్రయాణికుల తో మర్యాదపూర్వకంగా నడుచుకొనికి మరింత ఆదాయం పెంచాలని, ఈ రోజు నుండి భద్రాచలం- విజయవాడ బస్సు లకు మరింత ఆదాయం వచ్చునని తెలియ జేసియున్నారు. ఈరోజు నుండి విశాఖపట్నం డిపోలో దూర ప్రాంతాలకు అంతర్రాష్ట్ర సర్వీసులకు కొత్త బస్సులు వేయడం జరిగినది. డ్రైవర్స్ కండక్టర్స్ పోటీ తత్వంతో మరింత ఆదాయము విశాఖపట్నం డిపో కి తేవాలని బస్సుల రిపేర్లు ఎప్పటికప్పుడు చేయాలని కొత్త బస్సులు బీవిస్సు వారికి కొత్త టెక్నాలజీతో టూల్స్ సప్లై చేసి కిందను ఆదా చేయాలని తెలియజేసియున్నారు. ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరికి కూడా సన్ స్ట్రోక్ కు గురు కావద్దని ఎప్పటికప్పుడు మజ్జిగ మంచినీళ్లు తీసుకొని బస్ స్టేషన్ డిపోల్లో త్రాగునీటి సదుపాయము మరింత అధికము చేసి సిబ్బంది ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ కె.రాజశేఖర్ డిపో మేనేజర్ శ్రీ కె.గంగాధర్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ రామకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి ఉజ్వల, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ఎమ్మెస్ రావు, ఎస్ఎస్ శ్రీ అప్పారావు, అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు గ్యారేజ్ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొని విశాఖపట్నం డిపోను మరింత ఆదాయం తెచ్చేలాగా చేస్తావని తెలియజేసినారు.



## గూడుపమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు

నక్కపల్లి:(మేజర్ న్యూస్) నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని గురువారం ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, కో-ఆప్షన్ సభ్యుడు దూది నర్సింహమూర్తి, మాజీ కౌన్సిలర్ సియాద్రి శ్రీను,సోరంగి చిన్న, కిల్లాడ సత్యనారాయణ దర్శించుకున్నారు. వారి గోత్రనామాలతో ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. నవ దుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో నిర్మించిన ఆలయం అద్భుతంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఆలయ ధర్మకర్త శ్రీహరి రాజు ఆధ్వర్యంలో అమ్మవారి శేష వస్త్రంతో వారిని సత్కరించారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం.



పాయకరావుపేట ఏప్రిల్ 3 మేజర్ న్యూస్.

పాయకరావుపేట మరియు నామవరం గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త పై పంచాయతీ అధికారులు అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శానిటేషన్ పనులు,మంచి నీటి కొరత నివారణ చర్యలు,డ్రైనేజీ క్లీనింగ్,సిసి చార్జీలు,సర్వేలు తదితర అంశాల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.జయప్రకాశరావు,మండల విస్తరణ అధికారి సి.హెచ్ చంద్రశేఖర్ రావు,పంచాయతీ కార్యదర్శులు,కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



నరవ: స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 49 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులకు వార్షిక వేతనం 2.8%వ్రాూ% ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల చైర్మన్ జి సత్యనారాయణ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. జీ.వి ప్రదీప్ వర్మ అభినందనలు తెలియజేశారు అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలు కళాశాల %ణజూాచీ జణజ% వర్మ, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ టీం ఎం సుదీప్తి, %వీణఖ%. శరణ్య, %జూ%. మోహన్ కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలు అధిపతులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్న అధికారులు!



విశాఖ పట్నం, ఏప్రిల్ 3.

ఈ నెల 6వ తేదీ ఆదివారం జరగనున్న శ్రీ రామనవమి ఉత్సవానికి నగరంలోని జగదాంబ జంక్షన్, శ్రీ అంబికా బాగ్ వద్దనున్న శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో విస్తృతమైన ఏర్పాట్లు చేశామని శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం ఇఒ శోభారాణి తెలిపారు. గురువారం దేవస్థానము అవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆ రోజు జరగనున్న శ్రీ రామ నవమి సందర్భంగా నగరం నలుమూలల నుంచి సుమారు 5వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నా మన్నారు. దానికి తగ్గ విధంగా దేవస్థానం వద్ద ఏర్పాట్లు కూడా ముమ్మరంగా చేస్తున్నా మన్నారు. భక్తుల కోసం చలువ పందిళ్ళు, మంచినీటి సరఫరా, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న దేవస్థానం అర్చకులు బాలు మాట్లాడుతూ ఆరో తేదీ ఆదివారం ఉదయం 5 గంటలకు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహిస్తా మన్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణం ప్రారంభిస్తా మన్నారు. మరుసటి రోజు 7వ తేదీ ఉదయం శ్రీ స్వామి వారి పట్టాభిషేకం ఘనంగా నిర్వహిస్తా మన్నారు. శ్రీ రామ నవమి కళ్యాణ మహోత్సవం చేయించుకునే ఉభయ దాతలు 1,116 రూపాయల రుసుమును దేవస్థానం అధికారులకు చెల్లించి దానికి రశీదు తీసుకోవాలన్నారు. ఈ కళ్యాణం అనంతరం ఉభయ దాతలకు స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదం అంద చేస్తా మన్నారు. సుమారు 5వేల మంది భక్తులకు అన్న దానం చేస్తా మన్నారు. ఈ మీడియా సమావేశంలో దేవస్థానం ఈఈ వెంకట రమణ, దేవస్థానం ఏఇఒ తిరుమల ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# విశాఖ ఆర్చ్‌బిషప్‌గా ఉడుమల బాలను ప్రతిష్టాపించిన పోప్ ప్రతినిధి



జ్ఞానపురం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 03:

వేల మంది ప్రజల సాక్షిగా, ఘనంగా, ఆధ్యాత్మిక పండుగగా సాగిన వేడుకలో మోస్ట్ రెవరెండ్ ఉడుమల బాల విశాఖపట్నం ఆర్చ్‌బిషప్‌గా గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నంలోని జ్ఞానపురంలోని సెయింట్ పీటర్స్ కేథడ్రల్ గ్రౌండ్స్ లో జరిగిన ఆధ్యాత్మిక వేడుకకు పాపల్ రాయబారి, మోస్ట్ రెవరెండ్ డాక్టర్ లియోపోల్డో గిరెల్లి నేతృత్వం వహించారు. విశాఖపట్నం రోమన్ క్యాథలిక్ అగ్ర పీఠానికి ఉడుమల బాలను అగ్ర పీఠాధిపతిగా ప్రతిష్టాపన చేశారు. ప్రముఖ ఆర్చ్ బిషప్‌లు, బిషప్‌లు, ప్రొవిన్షియల్ సుపీరియర్లు, ప్రీస్ట్, మఠాధికారులు ఈ వేడుకకు హాజరయ్యారు. హైదరాబాద్ ఆర్చ్‌బిషప్ కార్డినల్ ఆంథోనీ పూలా, బిషప్ ఎమెరిటస్ గాలి బలి దివ్య సందేశాలిచ్చారు. అవుట్ గోయింగ్ అపోస్టలిక్ బిషప్ జయరావుతో పాటు, 500 మందికి పైగా ప్రీస్టులు, 500 మంది నన్స్, 10,000 మంది విశ్వాసులు ఈ చారిత్రాత్మక ఘట్టానికి ప్రత్యక్ష సాక్షులయ్యారు.తన తొలి ప్రసంగంలో ఉడుమల బాల "వరంగల్ నా జన్మభూమి అయితే %-% విశాఖ నా పుణ్యభూమి," అని అన్నారు. వరంగల్ నుంచి, పవిత్ర భూమి వైజాగ్‌కు రావడం దేవుని కృప అని నమ్ముతున్నానన్నారు. గొప్ప మనస్సు కలిగిన ప్రజల మధ్య సేవ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఐక్యత, శాంతి, సహకారం, అందరి మతాల మధ్య సామరస్యమే తమ లక్ష్యమని చెప్పారు. "విశాఖ ప్రజల ప్రేమకు ధన్యవాదాలు. కలిసికట్టుగా మెరుగైన విశాఖ, మెరుగైన ఆంధ్రప్రదేశ్, మెరుగైన భారత్ ను నిర్మిద్దాం," అని పిలుపునిచ్చారు.ఈ వేడుకకు ముందుగా వాల్తేరు ఆర్.ఎస్.లోని సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి సెయింట్ పీటర్స్ కేథడ్రల్ వరకూ ఊరేగింపు జరిగింది. అనంతరం సత్కార సభ, విందుతో వేడుక ముగిసింది.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగానే ఎరువులు వాడకం చేపట్టాలి



వ్యవసాయ అధికారి వాసుదేవరావులి

వి మాడుగుల ఈరోజు సాగరం మరియు వీరనారాయణ గ్రామాల్లో భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది రాబోయే తలకరిలో పంటలు వేయబోయే రైతన్న తప్పనిసరిగా మట్టి నమూనాను సేకరించి దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా అనకాపల్లిలో ఉన్న మట్టి నమూనా పరీక్ష ప్రయోగాల పంపించి వారు ఇచ్చిన ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడకం చేపట్టవలె ను రైతులకు. వ్యవసాయ అధికారి వాసుదేవరావు రైతులకు వివరించారు కావున రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడుకుంటే మంచిదని మంచి దిగుబడి వస్తదని ఎంత మోతాదులో వేసుకుంటే బాగుంటుంది ఆయన రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీ నాయకులు వ్యవసాయ సేవా సిబ్బంది రైతులు పాల్గొన్నారుసి

# వేసవి లో తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి



అధికారులు కు చూసిన ఎంపీడీవో. మేజర్ న్యూస్ వి మాడుగుల ఎంపిడిఒ ఆఫీసు లో ఏ ఈ ఆర్ బ్ల్యూ ఎస్ ఏ పీవో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో ఆఫీసులో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో అప్పారావు మాట్లాడుతూ అధికారులు అందరికీ నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని అదే విధంగా ఎన్ ఆర్ జి ఎస్ పని దగ్గర కూడా ఎప్పటికప్పుడు నీరు అందేట ట్టు చూసుకోవాలని గ్రామాల్లో బోర్లు కొళాయిలు ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# శాసనసభ అసెంబ్లీ స్పీకర్. అయ్యన్నపాత్రుడు.



రామభద్రపురం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఎవరికైనా ఇవ్వాలి అంటే కనీసం సభ్యులలో 10 శాతం ఓటింగ్ ఉంటేనే ప్రతిపక్ష హోదాకు అర్హులని , జగన్మోహన్ రెడ్డికి ఆ హ ర్హాత లేదని అందుకే ఆయనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని శాసనసభ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం మండలంలోని భూ సాయవలస గ్రామంలో ఆయన స్నేహితుడు గంట తిరుపతి రావు కుమారుడు వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేవాలయంలో దేవుడికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అసెంబ్లీలో స్పీకర్ స్థానం కూడా అంతే గౌరవప్రదమైనదని ఆయన అన్నారు. ముఖ్యంగా సీనియర్ శాసనసభ్యులు మాట్లాడేందుకు తక్కువ సమయం ఇచ్చి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు ఎక్కువ సమయం ఇస్తున్నానని అన్నారు. నియోజకవర్గాలలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ఎమ్మెల్యేలకు ఉంటుందని ఆ సమస్యలు పరిష్కరించడానికి శాసనసభలో క్వశ్చన్ అవర్, జీరో అవర్ సమయాలలో మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తున్నానని అన్నారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులకు కూడా ప్రతిరోజు ఇద్దరికీ శాసనసభలో మాట్లాడేందుకు అవకాశం ఉన్నదని అన్నారు. కనీసం మాజీ ముఖ్యమంత్రి జగన్ గానీ ఆయన శాసనసభ్యులుగాని సమావేశాలకు హాజరు కాకపోతే వారికి మాట్లాడేందుకు అవకాశం ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు. శాసనసభకు వచ్చి స్పీకరు సమయం ఇవ్వకపోతే తప్పు పట్టాలని సమావేశాలకు రాకుండా స్పీకర్ సమయం ఇవ్వడం లేదు అనడం దారుణమని వాపోయారు గత ప్రభుత్వము ఐదు సంవత్సరాల కాలంలో కేవలము 63 రోజులు మాత్రమే శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వము ఏర్పడి తొమ్మిది నెలల కాలంలో 38 రోజులు సమావేశాలు ఏర్పాటు చేశామని అన్నారు. శాసనసభలో చట్టాలకు లోబడి మాట్లాడవలసి ఉంటుందన? ఈ కార్యక్రమం బొబ్బిలి మ్మెల్యే బేబీ నాయన ఉత్తర్ ఆంధ్రా మ్మెల్సీ గాదె శ్రీనివాస్ నాయుడు బుడ చైర్మన్ తెంటూ లక్ష్మనాయుడు టీడీపీ జిల్లా ఉప అధ్యక్షులు మడక తిరుపతి నాయుడు గంట సాయి తదితరులు పాలుగోన్నారు

# రవి కిరణ్ మృతి తీరని లోటు.. - వైఎంసిఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు.



నరసన్నపేట ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : నందిగామ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రవికిరణ్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వైఎంసిఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు. ఆయన మృతి క్రికెట్ క్రీడకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలాస విద్యుత్ సబ్‌స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తున్న రవి కిరణ్ విధులు నిర్వహించేందుకు తన స్వగ్రామం తుంబయ్య పేట నుండి పలాస వెళుతున్న క్రమంలో నందిగామ వద్ద డివైడర్ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స పొందుతూ మరణించారు. రవి కిరణ్ ఇటీవల నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వైపిఎల్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నీకి ఎంపైర్గా తన విధులను నిర్వహించి క్రికెట్ క్రీడాకారుల మన్ననలని పొందారు. తమతో సరదాగా గడిపిన క్రీడాకారుడు మృతి పై నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ క్రీడాకారులు, వైఎంసిఏస్ సెక్రటరీ చిట్టిబాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం రవి కిరణ్ మృతికి కళాశాల మైదానంలో నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కొత్తపల్లి పాఠశాల పునరుద్ధరణకై భవిష్యత్తు కోసం భారీ ర్యాలీ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: మండలం కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను మళ్ళీ పునరుద్ధరించడానికి అక్కడ ఉపాధ్యాయులు, విద్యా కమిటీ, స్థానిక యువత, పూర్వవిద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలుతో కలిసి వినూత్నంగా భవిష్యత్తు కోసం భారీ ర్యాలీ పేరుతో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఒకప్పుడు 500 మంది విద్యార్థులతో కళకళ లాడేదని, వేర్వేరు కారణాలతో ఇప్పుడు కేవలం 200 మందికి పడిపోయిందని, దీంతో ప్రజలకు అవగాహన కల్పించి ఈ పాఠశాలకు పూర్వపు వైభవం తీసుకువద్దామని ఆ పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. గురువారం పిల్లల నమోదుకోసం ముఖ్యంగా షణ్ముఖ మాస్టర్ గైడెన్స్‌లో వినూత్నంగా పిల్లలచే మూడు భాషల్లో వివిధ కళా జాతాలు ప్రదర్శించి ప్రభుత్వబడి గొప్పతనాన్ని వివరించారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు పిల్లల నమోదు కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలా చక్కని బోధన చేసే బాధ్యత గల ఉపాధ్యాయులు వుంటే ప్రభుత్వ బడులు కళకళ




లాడుతాయని దానికి తమ వంతు సహకారం పూర్తి స్థాయిలో వుంటుంది అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. అప్పలనాయుడు, రాము, గౌరి, గోపి, దుబ్బ సంతోష్, సింహాచలం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పలువురును పరామర్శించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 03. మేజర్ న్యూస్.....

మెలియాపుట్టి మండలం చాపర , జాడు పల్లి, గ్రామల కి చెందిన పడాల శ్రీనివాసరావు,కదంబాల శంకరరావు, లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం వాళ్ళ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు ఉన్నారు.



## ఎమ్మెల్యే ఎంజీఆర్ దృష్టికి మెళియాపుట్టి సమస్యలు

మెళియాపుట్టి. ఏప్రిల్ 03. మేజర్ న్యూస్.....

మెళియాపుట్టి మండల కేంద్రంలోని పొందర వీధిలో తాగునీటి తదితర సమస్యల పై మండల తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర రెడ్డి, కాళ్ల వేణు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కు గురువారం వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం హయాములో పలుమార్లు అధికారులకు, నాయకులకు సమస్యలను పరిష్కరించాలని విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ వెంటనే స్పందించి అధికారులతో ఫోన్లో మాట్లాడారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

## తండ్రీ కొడుకులుపై దాడి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: మండలం చిన్నసాన పంచాయతీ గంగుపేట గ్రామానికి చెందిన చదునుపల్లి రాము ఆర్మీజవాన్ అదే గ్రామానికి చెందిన చదునుపల్లి అప్పన్న, ఆయన కుమారుడు చదునుపల్లి హరిబాబుపై గురువారం ఉదయం కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. వివరాల్లోకి వెళితే గాయపడిన చదునుపల్లి అప్పన్నకు అన్న కుమారుడైన చదునుపల్లి రాముకు ఇటీవల భూవివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం కూడా వీరు ఇరువురు మధ్య మాటమాట పెరిగి రాము ఆకస్మత్తుగా కత్తితో అప్పన్నపై దాడి చేయగా ఆ సమయంలో అక్కడే ఉన్న అప్పన్న కుమారుడు హరిబాబు అడ్డగించే ప్రయత్నంలో హరిబాబుకూడా గాయ పడ్డాడు. ఈ తరుణంలో గ్రామస్థులు కలుగచేసుకొని గాయపడిన తండ్రి కొడుకులను 108 వాహనం సహాయంతో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సూచనమేరకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు దగ్ధం

### వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి సూచన



కోటబొమ్మాళి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: స్థానిక వెంకన్ రోడ్డులో పి.రాంబాబుకు చెందిన రెండు ఈత చెట్లు గురువారం ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. ఖాళీ స్థలంలో పారిశుద్ధ్యం నిర్వహించి ఆ చెత్తను ఈత చెట్లుకు సమీపంలో నిప్పు ఎట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. చెత్తకు నిప్పుపెట్టి, ఇంటికి వెళ్లడంతో కొద్ది నిమిషాలకు కాలుతున్న నిప్పురవ్వలు ఈత చెట్లుకు పైకి ఎగసిపడి మంటలు దగ్ధమయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక శకటం అక్కడకు చేరుకొని మంటలను అదుపుచేశామని అగ్నిమాపక అధికారి పీఆర్ రెడ్డి తెలిపారు. అయితే ముదురుతున్న ఎండలు నేపధ్యంలో మరిన్ని భయంకరమైన అగ్ని ప్రమాధాలు జరిగే అవకాశం ఉందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.